ప్రజాశక్తి
మంగళవారం 12 ఆగస్టు 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

అభివృద్ధికి దూరంగా పల్నాడు!

పెండింగ్ ప్రాజెక్టులకు దక్కని మోక్షం - కొత్త జిల్లాగా ఏర్పడినా ప్రజలకు దక్కని ఫలాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా సమగ్రాభివృద్ధిపై నరసరావుపేటలో మంగళవారం సదస్సు జరగనుంది. నరసరావు పేటలోని మునిసిపల్ అతిథి గృహంలో ఉదయం 11 గంటలకు జరిగే ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, పల్నాడు జిల్లా విజ్ఞాన కేంద్రం ట్రస్టుచైర్మన్ గుంటూరు విజయకుమార్ తదితరులు ప్రసంగించ నున్నారు. దీర్ఘకాలికంగా పల్నాడు అభివృద్ధిపై అనేక ప్రజా ఉద్యమాలు జరిగాయి. అయినా పాలకుల్లో ఆశించినంత చిత్త శుద్ధి లేకపోవడంతో జిల్లా సమగ్రాభివృద్ధి జరగడం లేదు. గత 50 ఏళ్ల కాలంలో పల్నాడు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆశించిన అభివృద్ధి జరగలేదు. 1996నుంచి 2024 వరకు ముగ్గురు ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్, మంత్రి నారా లోకేష్ వేర్వేరుగా నాలుగు సార్లు వరికపూడిశెల ఎత్తిపోతలకు శంకుస్థాపన చేసినా ఇంత వరకు ముందుకు కదలలేదు. గత ఏడాది నవంబరు 15న అప్పటి సిఎం జగన్ శంకుస్థాపన చేసి వెంటనే పనులు ప్రారంభిస్తామని అప్పటి మాచర్ల సభలో ప్రకటించినా ఇంత వరకు ఎటువంటి పురోగతి లేదు. 2022 ఏప్రియల్ 2న పల్నాడు జిల్లా ఏర్పడింది. జిల్లా ఏర్పడినా ఇంత వరకు ప్రభుత్వ కార్యాలయాలకు మౌలిక వసతులు ఏర్పడలేదు. జిల్లాలో ప్రభుత్వ పరంగా వైద్య సదుపాయాలు ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదు. నర్సరావుపేటలో 200 పడకల ఆస్పత్రి అందుబాటులోకి వచ్చినా మాచర్ల, గురజాల, పెదకూరపాడు, వినుకొండ తదితర నియోజకవర్గాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్యశాలలు, పిహెచ్‌సిలు, ఇతర ఆస్పత్రుల్లో వసతులు మెరుగుపడ లేదు. విద్యా పరంగా ఈ నాలుగు నియోజకవర్గాల్లోని గ్రామీణ విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లక తప్పడం లేదు. ఎక్కువ మంది నరసరావుపేట, గుంటూరుకు వెళ్లి ఉన్నత చదువులు

2లో

ఆస్తులు తీసుకుని కొడుకు బయటకు నెట్టాడు

ఎస్‌పికి ప్రజాఫిర్యాదుల వేదికలో వృద్ధురాలు ఫిర్యాదు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా పోలీస్ కార్యాలయంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం సోమవారం నిర్వహించారు. జిల్లా ఎస్‌పి సతీష్ కుమార్ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా విన్నారు. ప్రజల నుండి అందిన వినతులను పరిశీలించిన ఆయన సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడి, నిర్ణీత గడువులోపు చట్టబద్ధంగా పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. బాధితులకు న్యాయం కల్పించడంలో నిర్లక్ష్యం చూపవద్దని అధికారులకు స్పష్టం చేశారు. తన కుమారుడు క్రాంతి కుమార్ తన ఆస్తి అంతా తనపేరున రాయించుకుని నిలువ నీడ లేకుండా చేశాడని పాలడుగుకు చెందిన లక్ష్మీరాజ్యం ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త యాక్సిడెంట్ లో చనిపోతే వచ్చిన ఇన్స్యూరెన్స్ డబ్బులు రూ. 13 లక్షలు కూడా తనకు తెలియకుండా డ్రా చేసుకుని అదేమంటే బెదిరిస్తున్నాడని తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు. తన కూతురు వద్ద ఉంటున్నానని తనని, అల్లుడిని వేధిస్తున్నారని కన్నీటి పర్యంతం అయ్యారు. బ్యాంకులో ఉన్న తన కూతురి మెడలోని చైన్ లాక్కుని వెళ్ళాడని తనపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ మేరకు ఎస్‌పికి ఫిర్యాదు అందించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి భయం లేకుండా తమ సమస్యలను నిరభ్యంతరంగా చెప్పవచ్చని భరోసా ఇచ్చారు. అదనపు ఎస్‌పి హనుమంతు, మహిళా డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి, క్రైం డిఎస్‌పి శివాజీ రాజు పాల్గొన్నారు.

శంకర్ విలాస్ బ్రిడ్జి కూల్చివేత, నూతన బ్రిడ్జి నిర్మాణం నేపథ్యంలో ..

ట్రాఫిక్ మళ్లింపులు పాటించాల్సిందే : ఎస్‌పి

2లో

క్విట్ ఇండియా ఉద్యమం...

సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయం

అమరుల స్మారకంగా తెనాలిలో రణరంగచౌక్..

నేడు సంస్మరణ సభ

2లో

సాగుకు సానుకూలంగా వర్షాలు

ఖరీఫ్ పనుల్లో రైతుల తలమునకలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నరసరావుపేటలో భారీ వర్షం

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో ఖరీఫ్ సాగుకు పూర్తిస్థాయిలో సానుకూల పరిస్థితులు ఏర్పడు తున్నాయి. కాల్వల చివరి భూములకు తప్ప 90 శాతం విస్తీర్ణంలో నీటి ఎద్దడి తొలగి పోయింది. సోమవారం రెండు జిల్లాల పరిధిలో భారీ వర్షాలు కురిశాయి. పల్నాడు జిల్లాలో మొత్తం 4.55 లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగు జరుగుతుందని అంచనా వేయగా ఈ ఏడాది తొలుత ఏర్పడిన వర్షాభావం వల్ల సాగు పూర్తి స్థాయిలో జరగదని అధికారులు భావించినా వాతావరణపరిస్థితులు సాగుకు అనుకూలంగా మారడం వల్ల మొత్తం విస్తీర్ణంలో సాగు పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుతం వర్షాలు విస్తారంగా కురవడం వల్ల నీటి ఎద్దడి తొలగిపోవడంతో రైతులు సాగు వైపు పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించారు. ఎక్కువ మంది రైతులు పత్తి, వరి, కంది, మొక్కజొన్న సాగు ఈ ఏడాది పెరుగుతుందని భావిస్తున్నారు. కొంత మంది రైతులు కొంత ఆలస్యం అయినా మిర్చి సాగుకు మొగ్గు చూపుతున్నారని తెలిసింది. నాగార్జున సాగర్‌లో గరిష్ట నీటి మట్టం 590 అడుగులు కాగా సోమవారం రాత్రి 589.4 అడుగుల వద్ద నీటి నిల్వ ఉంది. ఇప్పటికే సాగర్ కాల్వలకు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేస్తున్నారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో జలాశయాలకు మళ్లీ వరద పెరుగుతోంది. శ్రీశైలం నుంచి 1,01,577 క్యూసెక్కులు నీరు దిగువకు విడుదల చేస్తుండగా 65,800 క్యూసెక్కులకు సాగర్ జలాశయంకు వస్తోంది. సాగర్ నుంచి 77,132 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతల జలాశయానికి కూడా వరద ప్రవాహం వస్తోంది. ఎగువ నుంచి 61,550 క్యూసెక్కుల నీరు వస్తుండగా 44,849 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతలలో పూర్తి స్థాయినీటి నిల్వ 45.77 టిఎంసిలు కాగా ఈ ఏడాది ఇప్పటి వరకు 42 టిఎంసిల నీటి నిల్వలను అధికారులు కొనసాగిస్తున్నారు. ప్రకాశం బ్యారేజికి వరద ప్రవాహం పెరిగింది. ప్రకాశం బ్యారేజికి 1,01,482 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్టు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజికి పులిచింతలలో పాటు ఖమ్మం,కృష్ణా జిల్లాల నుంచి కూడా వరద ప్రవాహం వచ్చి కలుస్తోంది. అంతేగాక పులిచింతల జలాశయం నిండుకుండను తలిపిస్తోంది. గుంటూరు జిల్లాలో జిల్లా మొత్తం మీద ఈఏడాది ఖరీఫ్‌లో 2.25 లక్షల ఎకరాల్లో పంటలను సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు లక్షా 40 వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలసాగు చేశారు. ప్రధానంగా 90 వేల ఎకరాల్లో వరి సాగు, 25

2

పచ్చదనాన్ని పరచుకున్న పంటపొలం

ఆహ్వానము
45th YEAR ANNIVERSARY
ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక ఆవిష్కరణ
మరియు
పల్నాడు జిల్లా సమగ్రాభివృద్ధిపై సదస్సు
స్థలం : ది.12-08-2025 మంగళవారం ఉదయం 11 గంటలకు,
రైల్వే మొదటి గేటు వద్ద, మున్సిపల్ అతిథిగృహం, నరసరావుపేట.
సభాధ్యక్షులు :
శ్రీ చుక్కా శంకరరావు గారు, ప్రజాశక్తి జిల్లా ఇన్‌చార్జి, గుంటూరు
అతిథులు :
గౌ॥ డా॥ చదలవాడ అరవిందబాబు గారు, శాసనసభ్యులు, నరసరావుపేట
గౌ॥ శ్రీ పి.అరుణ్‌బాబు గారు, పల్నాడు జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్
శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు గారు, శాసన మండలి పూర్వ సభ్యులు
శ్రీ వి.కృష్ణయ్య గారు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు
శ్రీ గుంటూరు విజయకుమార్ గారు, పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ ఛైర్మన్
శ్రీ జి.శివరామకృష్ణ గారు, జనరల్ మేనేజర్, ప్రజాశక్తి, విజయవాడ
శ్రీమతి బి.సుధాకిరణ్ గారు, ప్రజాశక్తి జిల్లా కన్వీనర్, గుంటూరు.
శ్రీ నీరుకొండ కృష్ణ గారు, ప్రజాశక్తి పల్నాడు జిల్లా ఇన్‌చార్జి
- ప్రజాశక్తి సాహితీ సంస్థ, గుంటూరుజిల్లా.

బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న పద్మావతి

అవుట్సోర్సింగ్ విధానం సంస్థకు నష్టం

-కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగిని

ప్రజాశక్తి తెనాలి

బిఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్ ను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడాన్ని నిరసిస్తూ ఆ శాఖ తెనాలి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె పద్మావతి సోమవారం కార్యాలయం ఎదుట రోడ్డుమీద భైరాయించి నిరసన వ్యక్తం చేశారు. ఉదయం కార్యాలయ పని వేళలు ప్రారంభం నుంచి సాయంత్రం పని వేళలు ముగిసేంతవరకు ఆమె కార్యాలయం ఎదుటే భైరాయించారు. ఉద్యోగులు వారించినా ఆమె పట్టు వీడలేదు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్థలో ఉద్యోగులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని, పైగా సంస్థకు లాభం చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. అయితే కేవలం అధికారులు ప్రలోభాలకు తలొగ్గి తెనాలి కస్టమర్ సర్వీస్ సెంటర్ ను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారని ఆరోపించారు. రేపల్లెలో గతంలో కస్టమర్ సర్వీస్ సెంటర్ ను దక్కించుకున్న వ్యక్తులు సంస్థకు నష్టం కలిగించారని ఆరోపించారు. ఇదే విషయమై గతంలో ఉన్నతాధికారులకు కూడా లిఖితపూర్వకంగా తెలియజేశామని, పట్టించుకోలేదని ఆరోపించారు. పైగా తనను శాఖా పరంగా ఇబ్బందికి గురి చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థకు నష్టం జరగకూడదని నిరసన వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. దీనిపై డి ఈ (ఆపరేషన్స్) శ్రీనివాసరావు మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ విధానం శాఖాపరమైన పాలసీ విధానమని, దేశవ్యాప్తంగా అమలవుతుందని, దీనిలో స్థానికంగా అధికారుల ప్రమేయం లేదని, ఉన్నతాధికారులు, సంస్థ మార్గదర్శకాల ప్రకారమే అన్ని నిర్ణయాలు అమలవుతాయని చెప్పారు.సోమవారం రాత్రి 10గంటల వరకు మహిళ దీక్ష కొనసాగుతూనే ఉంది.

ద్విచక్ర వాహనంపై వెళ్లూ ట్రాఫిక్‌ను పరిశీలిస్తున్న ఎస్పి

ట్రాఫిక్ మళ్లింపులు పాటించాల్సిందే : ఎస్పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

శంకర్ విలాస్ బ్రిడ్జి కూల్చివేత, నూతన బ్రిడ్జి నిర్మాణం నేపథ్యంలో గుంటూరులో ట్రాఫిక్ సమస్యలపై జిల్లా ఎస్పి సతీష్ కుమార్ సోమవారం పరిశీలన చేశారు. నగరంలోని కీలక ప్రాంతాలలో ద్విచక్రవాహనంపై క్షేత్ర స్థాయిలో స్వయంగా పర్యటించి ట్రాఫిక్ పరిస్థితిని పరిశీలించారు. కంకరగుంట అండర్ పాస్, బ్రాడీపేట 4వ లైన్ ,శంకర్ విలాస్ సెంటర్, డొంక రోడ్డు, మూడు వంతెనలు, రంగాబొమ్మ సెంటర్, కొత్తపేట శివాలయం సెంటర్, డీమార్ట్ సెంటర్, నాజ్ సెంటర్, మహిళా కళాశాల రోడ్డును పరిశీలించారు. ఎక్కడా ట్రాఫిక్ జామ్ జరగకుండా ట్రాఫిక్ పోలీసులు సమర్థంగా విధులు నిర్వహించాలన్నారు. వాహనదారులు ట్రాఫిక్ మళ్లింపులు తప్పక పాటించాలని, దూకుడుగా వాహనాలను ఎలా పడితే అలా నడపరాదని, ట్రాఫిక్ నెమ్మదించినా సహనం పాటించాలన్నారు. వ్యాపార సముదాయాలు తమ కస్టమర్లకు ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు కల్పించాలన్నారు. వాహనదారులు రోడ్లపై కాకుండా నిర్ణీత పార్కింగ్ స్థలాల్లో వాహనాలు నిలిపేలా చూసుకోవాలన్నారు. పర్యటనలో ఈస్ట్ ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్, పశ్చిమ సిఐ సింగయ్య పాల్గొన్నారు.

సాగుకు సానుకూలంగా వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

దీంతో సాగు పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. మరో 15 వేల ఎకరాల్లో ఇతర పంటలు సాగు చేశారు. పల్నాడు జిల్లాలో 4.5 లక్షల విస్తీర్ణంలో సాగు చేయాల్సిఉండగా లక్ష ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేశారు. చిలకలూరిపేట, వినుకొండ, నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు దాదాపు 80 వేల ఎకరాల్లో ప్రత్తి సాగు చేశారు. 50 వేల ఎకరాల్లో కంది సాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 5 వేల ఎకరాల్లో సాగు చేశారు. ఐదు వేల ఎకరాల్లో మిర్చి, 10 వేల ఎకరాల్లో ఇతర పంటలను సాగు చేశారు. అయితే వర్షాలు దాదాపు నాలుగు రోజులు కొనసాగుతాయని వాతావరణ శాఖ అంచనా వేస్తున్నారు. భారీ వర్షం వల్ల పొలాల్లో నీరు నిలుస్తోంది.

అభివృద్ధికి దూరంగా పల్నాడు!

(మొదటిపేజీ తరువాయి)

చదువుతున్నారు. పల్నాడు జిల్లాలోని దాదాపు 100 గ్రామాలకు రహదారులు అధ్వానంగా ఉన్నాయి. వీటి గురించి పట్టించుకునే నాథుడు లేడు. నాగార్జున సాగర్ జలాశయం సమీపంలో ఉన్నా వినుకొండ, మాచర్ల, గురజాల నియోజక వర్గాల్లోని వేసవిలో దాదాపు 90 గ్రామాలకు నీటి ఎద్దడి తీవ్రంగా ఉంటోంది. పల్నాడు జిల్లా మొత్తానికి వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేసి అన్ని గ్రామాలకు రక్షిత నీటి సదుపాయం కల్పిస్తామని పాలకులు ఇచ్చిన హామీలు ఇంత వరకు కార్యరూపం దాల్చలేదు. రక్షిత మంచినీటి పథకాల నిర్వహణ సక్రమంగా లేదు. జలజీవన్ మిషన వంటి పథకాలను కూడా గత ప్రభుత్వం వినియోగించుకోక పోవడం వల్ల చాలా గ్రామాల్లో ఇప్పటికి తాగునీటి సమస్య వెంటా డుతోంది. గ్రామాల్లో మౌలిక వసతులకు నిధుల సమస్యను సాకుగా చూపుతున్నారు. నరసరావుపేట పట్టణంలో జిల్లా కేంద్రంగా మౌలిక సదుపాయాలు ఏమాత్రం మెరుగుపడలేదు. నరసరావుపేటలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు మౌలిక వసతులు కల్పించడంపై గత ప్రభుత్వం దృష్టి సారించలేదు. పల్నాడులో మౌలిక వసతులు, వెనుకబడిన ప్రాంతాల్లో విద్యా, వైద్య సదుపాయలు కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

నేడు గుంటూరుకు గవర్నర్ రాక

- ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో మంగళవారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో జరిగే ఏ.పి క్లైమేట్ యాక్షన్ క్యాంపెన్ అండ్ అమరావతి ప్లాస్టిక్ ఫ్రీ సిటీ క్యాంపెన్ ప్రారంభోత్సవంలో గౌరవ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పాల్గొంటున్న నేపధ్యంలో అందుకు సంబంధించి ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ , సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, నగర నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర , నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి పరిశీలించారు. వేదికపై ఏర్పాట్లు , సీటింగ్ ఏర్పాట్లు , పీఏ సిస్టమ్ తనిఖీ ఏర్పాట్లపై అధికారులు , రెడ్ క్రాస్ సొసైటి ప్రతినిధులతో చర్చించి సూచనలు అందించారు. పరిశీలనా కార్యక్రమంలో ఆర్డిఓ కె.శ్రీనివాసరావు , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ వై .బి .రామారావు, కోశాధికారి రామచంద్ర రాజు, తూర్పు మండల తహసీల్దార్ సుభాని, అధికారులు పాల్గొన్నారు.

విజ్ఞాన మందిరంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్

క్విట్ ఇండియా ఉద్యమం...సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయం

ఏడుగురు స్వాతంత్ర్య పోరాటయోధులు బలి
-అమరుల స్మారకంగా రణరంగచౌక్..నేడు సంస్మరణ సభ
క్విట్ ఇండియా ఉద్యమ అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా...

ప్రజాశక్తి-తెనాలి:

స్వాతంత్రోద్యమంలో క్విట్ ఇండియా ఉద్యమం సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయం. ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించి, భారత స్వాతంత్ర పోరాటానికి ఓ రూపాన్ని తెచ్చిన ఘటన. బ్రిటిష్ నిరంకుశ దొరతనానికి చరమగీతం పాడేందుకు బీజం వేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం. తెల్లదొరలు దేశం విడిచి పారిపోక తప్పదని శాసించిన నినాదం. ఏడుగురు స్వాతంత్ర్య సమరయోధులు బ్రిటిష్‌వారి తూటాలకు బలైన కీలక ఘట్టం. వారి స్థూపాల సాక్షిగా రణరంగచౌక్‌గా వినోతిల్లుతూ కుంటున్న తెనాలి ఉద్యమ కెరటాలు. 1942 ఆగష్టు 12న తెనాలిలో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమ ప్రస్థానం వివరాలిలా ఉన్నాయి.

బ్రిటిష్ పాలకుల చెర నుంచి విముక్తి కోసం జాతిపిత మహాత్మాగాంధీ నేతృత్వంలో దేశ స్వాతంత్ర్య పోరాటం ముమ్మరంగా జరుగుతున్న తరుణమది. ఉద్యమం ఊపందుకున్న దశలో క్విట్ ఇండియా ఉద్యమానికి మహాత్మాగాంధీ పిలుపునిచ్చారు. ఆ పిలుపుతో దేశవ్యాప్తంగా బంద్‌కు సన్నాహాలు జరుగుతున్న వేళ. దానిలో భాగంగా అప్పటి స్వాతంత్ర్యోద్యమంలో చురుగ్గా పాల్గొన్న స్థానిక నాయకులు కల్లూరి చంద్రమౌళి, వెలువోలు సీతారామయ్య, అవుతు సుబ్బారెడ్డి కలిసి స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రణాళిక రూపొందించారు. దాని ప్రకారం 1942 ఆగష్టు 12న బంద్ పాటించేందుకు సన్నద్ధులయ్యారు. అప్పటికే దేశస్వాతంత్ర్యం ఆవశ్యకత నరనరాన జీర్ణించుకున్న స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో జనం గుంపులు గుంపులుగా బంద్‌లో పాల్గొన్నారు. వారంతా ఒకే దఫా స్థానిక రైల్వేస్టేషన్ వద్దకు చేరారు. అక్కడ నార్త్ క్యాబిన్ సమీపంలో నిలిపి ఉన్న ఓ ఆయిల్ ట్యాంకర్‌కు, మద్రాసు వెళ్లేందుకు నిలిచి ఉన్న పాసింజరు రైలుకు కూడా ఆందోళనకారులు నిప్పు పెట్టారు. దీంతో పరిస్థితులు ఉన్నట్టుండి ఉద్రిక్తంగా మారాయి. సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ, కలెక్టర్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని సమీక్షించారు. అప్పటికే పరిస్థితి చేయదాటిపోయినట్లు గమనించి, పోలీస్ బెటాలియన్‌ను పిలిపించారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ఎస్పీ ఫైరింగ్‌కు ఆదేశించారు. దీంతో తుపాకీ మోతతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లిపోయింది. పోలీసులు తూటాలకు ఆందోళనకారులు చెల్లాచెదురుకాగా, తూటాలకు ఏడుగురు స్వాతంత్ర్యోద్యమయోధులు బలైపోయారు. కాల్పుల్లో మాజేటి సుబ్బారావు, సిరిగిరి లింగం, లక్ష్మీనారాయణ, తమ్మినేని సుబ్బారెడ్డి, గాలి రామకోటయ్య, ప్రయాగ రాఘవయ్య, జాస్తి అప్పయ్య అశువులుబాసారు. ఏకకాలంలో పోలీసు కాల్పుల్లో ఏడుగురు మృతి చెందటం విస్మయానికి గురి చేసింది. బ్రిటిష్‌వారి హింసకు అద్దంపట్టింది.

యావత్ ప్రపంచాన్ని...చివరకు బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఆలోచింపచేసిన ఘటన...

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తి, దాని ఫలితంగా జరిగిన హింస, తెల్లవారి తూటాలకు ఏడుగురు స్వతంత్ర్య సమరయోధులు మృతి చెందటం అప్పటి ఏకైక సామాజిక మాధ్యమం రేడియోలో హోరెత్తించింది. యావత్ ప్రపంచాన్ని ఈ ఘటన ఆకర్షించింది. అంతర్జాతీయ స్థాయిలో చర్చకు తావిచ్చింది. భారతీయుల స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి, ఐక్య పోరాటాన్ని ఎలుగెత్తి చాటింది. చివరికి ఎంతో నిరంకుశంగా వ్యవహరించిన బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూడా ఆలోచింపచేసిందని చెప్పటంలో అతిశయోక్తి లేదు.

తెనాలిలోని రణరంగచౌక్‌లో అమరుల స్థూపాలు

ఏడు స్థూపాలు ఏర్పాటు...రణరంగ చౌక్‌గా నామకరణం

క్విట్ ఇండియా ఉద్యమంలో అమరులైన ఏడుగురు స్వాతంత్ర్యపోరాట యోధుల స్మారకంగా స్థూపాలు ఏర్పాటు చేశారు. అప్పటి మున్సిపల్ చైర్మన్‌గా పనిచేసిన ఆలపాటి వెంకట్రామయ్య అమరుల స్థూపాల ఏర్పాటుకు చొరవచూపారు. ఆ ప్రాంతాన్ని రణరంగ చౌక్‌గా నామకరణం చేశారు. అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి నేతృత్వంలో ఏఐసిసి అధ్యక్షులు కామరాజ్ నాడార్ 1959 డిసెంబర్ 20న స్థూపాలను ఆవిష్కరించారు. ప్రతి ఏటా అమరుల స్థూపాల వద్ద క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో ఆగష్టు 12న, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగష్టు 15 తేదీలలో నివాళు లర్పించటం ఆనవాయితీగా వస్తోంది.

పరీక్షలను పర్యవేక్షించిన డిఇఒ

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి కె.వి.రెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో సోమవారం జరిగిన ఫార్మేటివ్ అసెస్మెంట్ మొదటి పరీక్షలను తెనాలి ఎడ్యుకేషన్ డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి పిశాంతకుమారి పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా తీసుకొచ్చిన నూతన విధానంలో విద్యార్థినీ విద్యార్థులు ఈ పరీక్షలు రాశారు. ఒకే పుస్తకంలో నాలుగు ఫార్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలతో పాటు రెండు సమ్మిట్ పరీక్షలు, చివర్లో గ్రాండ్ టెస్ట్ పరీక్షలు ఈ పుస్తకంలోనే రాయాల్సి ఉంటుంది. వీటితో పాటు ప్రాజెక్ట్ వర్క్, విద్యార్థి స్కిల్స్, ఓఎంఆర్ షీట్ ఇందులోనే పొందుపరచబడి ఉంటుంది. పరీక్షల ఏర్పాట్లపై డిఇఒ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి పాల్గొన్నారు.

పిడుగురాళ్ళలో చోరీ

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

పట్టణంలోని యరపతినేని నగర్‌లోని ఓ ఇంట్లో చోరీ జరిగినట్లు సోమవారం పోలీసులు తెలియజేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన వెచ్చా ఆంజినేయులు బియ్యం వ్యాపారం చేస్తుంటాడు. ఈనెల 7వ తేదిన హైదరాబాద్‌లోని బంధువుల ఇంటికి కుటుంబంతో వెళ్ళాడు. సోమవారం ఉదయం ఇంటికి వచ్చే చూసే సరికి ఇంటి తాళం పగలకొట్టి ఉండటాన్ని గమనించి లోపలికి వెళ్ళి చూడగా ఇంట్లో ఉన్న బీరువా, షోకేజ్ తాళాలూ పగలకొట్టి ఉండటాన్ని చూసి వెంటనే పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించారు. బీరువాలో ఉన్న 80గ్రాముల బంగారం, 5 కిలోల వెండి, రూ. 50వేలు పోయాయని బాధితుడు ఆంజనేయులు తెలిపినట్లు వారు తెలియజేశారు. దొంగలు ఇంటి బయట గేటు తాళం పగలకొట్టకుండా ఇంటి పైకి వెళ్ళి మెట్ల మార్గం ద్వారా లోపలికి వెళ్ళి లోపల తలుపులు పగలగొట్టి దొంగతనం చేశారని చెప్పారు. బయట గేటు తాళం అలాగే ఉండటంతో ఇరుగుపొరుగు గమనించలేదని పోలీసులు తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని దర్యాప్తు చేస్తామని వారు తెలియజేశారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



బ్రహ్మయ్య

సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల గ్రామానికి చెందిన పచ్చా హనుమంతరావు తండ్రి బ్రహ్మయ్య అదృశ్యంపై సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. హనుమంతరావు కుటుంబ సభ్యుల్లో ఒకరైన పచ్చా వీరాంజనేయులు ఆస్తుల విషయంలో ఒత్తిడి తేవటంతో ఈనెల ఒకటవ తేదీన ఇంటి నుండి వెళ్ళిపోయి తిరిగి రాలేదని హనుమంతరావు వదిన పచ్చా రమాదేవి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ తెలిసిన సత్తెనపల్లి రూరల్ సిఐ నెం 9440796231, రూరల్ పోలీస్ స్టేషన్ 08641232033 నెంబర్లకు తెలియచేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈతకెళ్లి యువకుడు గల్లంతు

ప్రజాశక్తి - విపిసౌత్

నాగార్జునసాగర్ కుడికాలువలో ఈతకు దిగి ఒక యువకుడు గల్లంతైన విషాద సంఘటన సోమవారం మాచర్ల మండలం తాళ్లపల్లి కుడికాలవ వద్ద చోటు చేసుకుంది. దాచేపల్లి మండలం వీరపురం గ్రామానికి చెందిన యానాల శివ (28) అవివాహితుడు. మాచర్లలో ఇంటర్నెట్ టెక్నీషన్‌గా పని చేస్తున్నాడు. నాగార్జున సాగర్‌లో నాలుగు క్రస్ట్ గేట్లు నుండి నీరు విడుదల చేయడంతో అక్కడకు వెళ్లిన సాగర్ నుండి మాచర్ల వస్తూ తాళ్లపల్లి కుడి కాలువ బ్రిడ్జి వద్ద ఈత కొట్టేందుకు కాలువలోకి దిగాడు. ఈత కొడుతుండగా నీటి ఉధృతి అధికంగా ఉండడంతో నీటిలో మునిగి గల్లంతయ్యాడు. శివ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, ఏటుకూరు, డోర్.నెం. 2-63 కాపురస్తురాలు ఉగ్గిరాల అనసూయ దేవి, W/o.దానరావు గారి సూచనలమేరకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింటుకు ది.18-02-2017న పెన్నాటి రామాయమ్మగారు వ్రాయించిన వీలునామా రీత్యా నాక్లయింటుకు సంక్రమించిన ఆస్తి అనగా గుంటూరు డి॥ & సబ్.డి॥, జి.యం.సి. ఏరియాలో చేరిన ఏటుకూరు గ్రామం తాలూకు డి.నెం.210రు య.14-58 శెంట్లు మింజుమలె య.1-00శెంట్ల మెరక భూమికి చెందిన ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు ది.08-07-1987న గుంటూరు యస్.ఆర్.ఓ.లో ద.నెం.5516/1987గా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు మరికొన్ని డాక్యుమెంట్లు తీసుకొని నల్లపాడు సబ్.రిజిస్ట్రారు ఆఫీసుకు ది.06-08-2025న పని నిమిత్తం వెళ్ళినప్పుడు నల్లపాడు వద్ద పోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికినయెడల నాకు గాని, నాక్లయింటుకు గాని అందజేయగలరు.

తన్నీరు సూర్య నారాయణ, అడ్వకేట్,
గుంటూరు. సెల్ : 9291339129

విస్తృతంగా విద్యుత్ విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి- మేడికొండూరు

మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ విభాగపు విజిలెన్స్ అధికారులు సోమవారం విస్తృత తనిఖీలు చేపట్టారు. విద్యుత్ విజిలెన్స్ ఆపరేషన్ విభాగం సిఆర్‌డిఏ పర్యవేక్షణ అధికారి ఎం. శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఈ తనిఖీలు చేపట్టారు. 32 మంది అధికారులు 96 మంది సిబ్బంది 32 బృందాలుగా విడిపోయి మండలంలోని 14 గ్రామాలలో 1839 సర్వీస్‌లను తనిఖీ చేశారు. రూ1.80 లక్షలు అపరాధ రుసుము విధించారు. అందులో భాగంగా మీటర్ లేకుండా నేరుగా విద్యుత్తు వాడుతున్న్ని ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున అపరాధ రుసుం విధించారు. మీటరు ఉండీ అక్రమంగా విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతున్న ముగ్గురికి రూ.53 వేలు విధించారు. అనుమతించిన లోడు కంటే వాడుతున్న అదనపు లోడికి 29 మందికి దగ్గర 1.18 లక్షలు అపరాధ రుసుం వేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యుత్ సర్వీసుల తనిఖీలు భారత విద్యుత్ చట్టానికి లోబడి ఉంటాయని అన్నారు. మీటర్ చిలుం పట్టినా, ఊడిపోయిన వెంటనే సంబంధిత అందుబాటులో ఉన్న విద్యుత్ సిబ్బందికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. తనిఖీలలో సిహెచ్ వెంకటేశ్వరరావు, డిపి ఈ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై ఏడుకొండలు డి వెంకన్న చౌదరి, డి ఈ కే రవికుమార్ ఎన్ మల్లికార్జున ఆపరేషన్స్ డిఈ, ఏఈలు పాల్గొన్నారు.

పంచాయతీ స్వీపర్ ఆత్మహత్య

ప్రజాశక్తి - ఎడ్లపాడు

ఎడ్లపాడు పంచాయతీ కార్యాలయంలో స్వీపర్‌గా పనిచేస్తున్న హృదయ రాణి (35) సోమవారం ఆత్మహత్య చేసుకున్నారు. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు చదువుకుంటున్నాడు. కుమార్తెకు వివాహం అయింది. మధ్య మనస్పర్ధల కారణంగా కొంతకాలంగా భార్యాభర్తలు విడివిడిగా ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న వెంటనే ఎడ్లపాడు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకున్నారు.

మృతదేహం లభ్యం

ప్రజాశక్తి- తాడేపల్లి

ఈత సరదా కోసం ఆదివారం రాత్రి ఉండవల్లి గుంటూరు ఛానల్‌లో గల్లంతు వ్యక్తి మృత దేహాన్ని సోమవారం వెలికి తీశారు. ఎస్ఐ ఖాజావలి తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ వాంబే కాలనీకి చెందిన జంపన భవానీ శంకర్ మృతదేహాన్ని ఎస్డీఆర్ఎఫ్ బృందం సహకారంతో వెలికి తీసినట్లు ఖాజావలి తెలిపారు. మృతదేహాన్ని మంగళగిరి మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

నోటీసు
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఈ.పి. నెం. 9/2025 ఇన్ ఓ.యస్.నెం. 183/2018

బిట్వీన్ :
Gamidi Nageswara Rao ..... డిహెచ్‌ఆర్
ఎదిరి
Gajula Srinivasa Rao (died) and others .... జెడిఆర్స్

To,
JDR2 : Yedlapalli Siva Leela, W/o Gajula Srinivasa Rao
JDR3 : Gajula Anusha, D/o Gajula Srinivasa Rao, Both are R/o D.No. 10-1-80, Flat No. 401, Sri Towers, Ravi Towers Back Side, Chenchupet, Tenali.

పై నెంబరు ఈ.పి.లో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను ఆర్డర్ 21 రూలు 46 నోటీసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 22-8-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనియెడల సదరు ఈ.పి. మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 22-8-2025

బి.విజయకుమార్,
డిహెచ్‌ఆర్ తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 9010201029.

IN THE COURT OF THE A.P. CO-OPERATIVE TRIBUNAL AT VIJAYAWADA
O.P. NO. 81/2025

Between :
The Kakatiya Mutyally Aided Thrift and Credit Co-Operative Society Limited, Regd. No. AMC/GNT/DCB/2001/532, Re. by its Authorized person, Kothapet, Tenali, Guntur District .... Petitioner
AND
R1 : Kothapalli Prameela W/o Ramesh, D.No. 7-5-40, Opp. New Petrol Bunk, Ganganamma pet, Tenali, Guntur Dist. - 522201.
R2 : Uggam Usha Rani, W/o Ravi Sekhar, D.No. 7-5-40, Opp. New Petrol Bunk, Ganganamma pet, Tenali, Guntur Dist. - 522201.
R3 : Kothapalli Venkatesh, S/o Late Ramesh, D.No. 7-5-40, Opp. New Petrol Bunk, Ganganamma pet, Tenali, Guntur Dist. - 522201.

పై నెంబరు గల ఓ.పి.లో పిటీషనరు అయినటువంటి సొసైటీ వారు రెస్పాండెంటు అయినటువంటి మీపై రావలసిన బాకీ నిమిత్తం సదరు పై కోర్టులో ఓ.పి. వేసివున్నారు. సదరు శ్రీ కోర్టువారు ఎన్ని సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషనుకు ఉత్తర్వులు జారీ చేసివున్నారు. కావున మీరు ది. 04-09-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఏమైనా క్షేపణలు వున్న యెడల తెలుపుకొన గలరు. లేనిచో పై నెంబరు గల పిటీషనును మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదాతేది : 04-09-2025

M. Parameswara Rao, B.Com., LL.B.,
Advocate,
D.No. 31-15-11, Katurivari Street,
Machavaram Down,
Vijayawada - 520 004.
Cell : 9390606066

In the court of the Hon'ble III Additional Civil Judge [Junior Division] Vijayawada
O.S.No. 786/2022

Between:
Ravela Srinivas Rao ... Plaintiff
And
Thotakura Ramesh & 3 others ... Defendants

Summons to 4th Defendant
Gogineni Satya Prasad, S/o. Venkata Ratnam, R/o. Door No. 11-5-15/12, Chandra Mouli Nagar, Sattenapalli - 522403, Guntur District.

పై నెంబరు దావా నందు 4వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీరు పై కోర్టు వారి ఎదుట ది. 21-08-2025 ఉ॥ 10-30 ని॥లకు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను లేని యెడల పై దావాను మీ పరోక్షమున తీర్మానింపబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
ఇట్లు
K.V. Ranga Rao
Advocate
Vijayawada. Ph: 7396873555

వాయిదా తేది: 21-08-2025

పబ్లిక్ నోటీసు
ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ) రి.నెం. ABC-CS/006/2015,
H.O. ABCCS, Endowments Commissionersate Campus, Gollapudi, Vijayawada, Krishna (D), A.P - 521 225, Ph : 0866-6650307
B.O : ABCCS, C/o Yadavalli Vari Satram, Beside Modern Theatre, Kothapeta, Guntur, Guntur(D), A.P.-522201. Ph : 0863-2958557, 9281029467

ఈ ప్రకటనలోని వారి తాలూకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తి సొసైటీ నందు తనఖా పెట్టి, అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్తి తనఖాపై సొసైటీవారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజుల లోపుగా లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరములను రిజిష్టరు పోస్టు విత్ ఎక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా మా సొసైటీకి తెలియపర్చవలసినదిగా కోరుతున్నాము.

Sl.No.	Applicant Name & Present Residence Address	Description of the Property
	Name : Mr Thutapalli Veera Venkata Lakshmi Prasad S/o. T. Seetha Rama Sastry GL No. 76080 Mobile No. 9515846922 Mr. Thutapalli Sai Sravan Kumar S/o. Thutapalli Veera Venkata Lakshmi Prasad G.L. No. 84285 Mobile No. 9949331654 Mrs : Thutapalli Pushpa Latha, W/o Thutapalli Veera Venkata Lakshmi Prasad G.L. No. 76159 Mobile : 9949287736	An Extent of 189 Sq. yards or 158.03 Sq. Mts of site the applicant sold away the property in an extent of 89 Sq. yards of site to Muppirisetti Venkayamma vide Document No. 561/2016. After that the applicant having 189-89=100 Sq. yards of site. In this regard for ascertain actual boundaries with RCC roofed building there in Demacration No. 929/3, 929/5 Block No.12 Door No.12-36, Assesment No. 1624, Situated at Kolakaluru Village and Grama Panchayat Duggirala Sub Registry, Guntur District - 522307. **Value : Rs.22.27 lacs**

Guntur
Dt. 11/08/2025

Branch Manager
Sd/- DVS PAVAN KUMAR
Cell : 9281029467

నోటీసు
మహారాజశ్రీ బాపట్ల అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A. No.117/2024 IN O.S. 4/21

గొడ్డటి రవికుమార్ .. పిటీషనరు/వాది
ఎదిరి
గొడ్డటి శ్రీనివాసరావు మరియు 7గురు. .... రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

1. శ్రీ వట్టికూటి సత్యసాయి బాబు అలియాస్ సాయిబాబు, S/o లేటు చౌదరి, కేరాఫ్ సీతారామ రైస్ మిల్, మునిపల్లె గ్రామము, పొన్నూరు మండలము, గుంటూరు జిల్లా
2. శ్రీమతి తలశిల నాగరాజకుమారి, భర్త : లేటు రంగారావు, మునిపల్లె గ్రామము, పొన్నూరు మండలము, గుంటూరు జిల్లా

పై తెలిపిన శ్రీ కోర్టులో పై తెలిపిన రెస్పాండెంట్లపై దాఖలు చేయబడిన పై నంబరు దావాలో 4వ మరియు 7వ ప్రతివాదులైన మీపై పై తెలిపిన దావాను డిఫాల్ట్ క్రింద శ్రీ కోర్టు వారు డిస్మిస్ చేయుటచే పై నంబరు దావాలో 4వ మరియు 7వ ప్రతివాదులైన మీపై సదరు దావాను పునరుద్ధరణ చేయుటకు పై తెలిపిన పిటీషనర్ అయిన శ్రీ గొడ్డటి రవికుమార్ మీపై పై తెలిపిన పిటీషన్ ను సి.పి.సి లోని ఆర్డర్.9 రూల్.9 క్రింద దాఖలు చేసియుండిరనిన్నీ, సదరు పిటీషన్ న్ను శ్రీ కోర్టు వారు ది. 29-8-2025న మీ హాజరు నిమిత్తము వాయిదా వేసియున్నారు. కావున ది.29-8-2025 న10.30 ని॥ లకు మీరు నేరుగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా కాని పై తెలిపిన శ్రీ కోర్టులో హాజరై శ్రీ కోర్టు వారితో మీ ఆక్షేపణలు, అభ్యంతరాలు మనవి చేసుకొనవచ్చును. లేని యెడల పై నంబరు పిటీషన్ను శ్రీ కోర్టు వార్లు మీ పరోక్షంలో విచారించి తీర్మానం చేయుదురని శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియచేయడమైనది.

వాయిదా తేది మరియు మీరు హాజరు కాబడవలసిన తేది : 29-08-2025 ఉదయం : 10.30 గం॥లకు

బాపట్ల,
తేది. 12-08-2025

రామప్రభు మాడభూషి,
పిటీషనర్ల తరపు న్యాయవాది పొన్నూరు,
సెల్ నెం. 9849843562

దావా సమను ఆర్డర్.5, రూల్. 5
మహారాజశ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S. 14/25

పఠాన్ మహిబుల్లా ఖాన్ .... వాది
ఎదిరి
గోవాడ విజయభాస్కర్ .....ప్రతివాది
టు
శ్రీ గోవాడ విజయభాస్కర్, S/o లేటు గోవాడ సూర్యప్రకాశరావు, డోరు నెం. 9-18-19, 11వ వార్డు, నిడుబ్రోలు గ్రామము, పొన్నూరు పట్టణము, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాను మీపై అగ్రిమెంట్ ఆఫ్ సేల్ అమలు నిమిత్తంగా పై తెలిపిన కోర్టులో, పై తెలిపిన వాది అయిన పఠాన్ మహిబుల్లా ఖాన్ దాఖలు చేసియుండుట వలన మీ హాజరు నిమిత్తము పై తెలిపిన దావాను ది.09-09-2025న శ్రీ కోర్టు వారు వాయిదా వేసియున్నారు. మీరు నేరుగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా కాని ది. 09-09-2025న ఉ? 10.30 గం?లకు హాజరై అలాగే అన్ని ప్రశ్నలకు ఉత్తరము చెప్పగూడిన కూడా వచ్చే ఏదో ఒక మనిషి ద్వారా గాని సదరు దావాకు ప్రత్యుత్తరము చెప్పవలసి యుంటుంది. ఈ సమను ప్రచురుణ తేదీ నుండి మీరు ఈ దావాలో సంజాయిషి చెప్పు రిటన్ స్టేట్మెంటును 30 రోజులలోగా దాఖలు చేయవలసి యుంటుంది. లేని యెడల శ్రీ కోర్టు వారు పై నంబరు దావాను మీ పరోక్షంలో విమర్శ చేసి విచారించి తీర్మానం చేయుదురని శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ సమను పబ్లికేషన్ ద్వారా మీకు తెలియచేయడమైనది.

వాయిదా తేది మరియు మీరు హాజరు కాబడవలసిన తేది : 09-09-2025 ఉదయం : 10.30 గం॥లకు

బాపట్ల,
తేది. 12-08-2025

రామప్రభు మాడభూషి,
పిటీషనర్ల తరపు న్యాయవాది పొన్నూరు,
సెల్ నెం. 9849843562

నోటీసు
మహారాజశ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A. No.248/2025 IN O.S. 14/25

పఠాన్ మహిబుల్లా ఖాన్ .... పిటీషనరు/వాది
ఎదిరి
గోవాడ విజయభాస్కర్ .... రెస్పాండెంటు/ప్రతివాది

శ్రీ గోవాడ విజయభాస్కర్, S/o లేటు గోవాడ సూర్యప్రకాశరావు, డోరు నెం. 9-18-19, 11వ వార్డు, నిడుబ్రోలు గ్రామము, పొన్నూరు పట్టణము, గుంటూరు జిల్లా

పై తెలిపిన శ్రీ కోర్టులో మీపై దాఖలు చేయబడిన పై నంబరు దావాలో పిటీషనర్ అయిన పఠాన్ మహిబుల్లా ఖాన్ మీపై పై నంబరు పిటీషన్ ను ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థికి సంబంధించి మీరు ఎటువంటి బదిలీలు ఎవరి పేరున చేయకుండా తాత్కాలిక ఇంజక్షన్ ఉత్తర్వులకై దాఖలు చేసియున్నారు. శ్రీ కోర్టు వారు పై తెలిపిన పిటీషన్ను మీ హాజరు నిమిత్తంగా ది. 9-9-2025న వాయిదా వేసియున్నారు. కావున ది.9-9-2025న 10.30 ని॥ లకు మీరు నేరుగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా కాని పై తెలిపిన శ్రీ కోర్టులో హాజరై పై తెలిపిన పిటీషన్పై శ్రీ కోర్టు వారితో మీ ఆక్షేపణలు, అభ్యంతరాలు మనవి చేసుకొనవచ్చును. లేని యెడల పై నంబరు పిటీషను శ్రీ కోర్టు వారు మీ పరోక్షంలో విచారించి తీర్మానం చేయుదురని శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియచేయడమైనది.

షెడ్యూలు

గుంటూరు జిల్లా, పొన్నూరు సబ్ జిల్లా, పొన్నూరు మున్సిపాలిటీ పరిధిలో గల 11వ వార్డు, నిడుబ్రోలు కు చెందిన 354 చ॥ గ॥ 2 చ॥ అ॥ ల విస్తీర్ణము గల పూరా భూమికి హద్దులు.

తూర్పు : మున్సిపల్ రోడ్డు .. 44 అ॥ 4 అం॥లు
దక్షణం : మున్సిపల్ రోడ్డు .. అ 81అ॥ 6 అం॥లు
పడమర : మున్సిపల్ రోడ్డు ..34 అ॥ 6 అం॥లు
ఉత్తరం : కొంత మేరకు నన్నపనేని వీరయ్యా గారి చురు నీళ్ళ స్థలము మరికొంత మేరకు ఖాళీ స్థలము. 80 అ॥ 6 అం॥లు

పై హద్దులలో గల 354 చ॥ గ॥ 2 చ॥ అ॥ ల స్థలములో నెలకొని ఉన్న డోరు నెం. 9-18-19 గల రెండు అంతస్తుల ఆర్.సి.సి భవనము మరియు విద్యుత్ అమర్పులు వగైరాలతో కలుపుకొని 1/4వ వంతు అవిభక్త వాటా.

వాయిదా తేది మరియు మీరు హాజరు కాబడవలసిన తేది : 09-09-2025 ఉదయం : 10.30 గం॥లకు

బాపట్ల,
తేది.12-08-2025

రామప్రభు మాడభూషి,
పిటీషనర్ల తరపు న్యాయవాది పొన్నూరు,
సెల్ నెం. 9849843562

13న క్విట్ కార్పోరేట్ జయప్రదం చేయండి

పోపూరి రామారావు 6వ వర్ధంతి, ఎం.ఎస్. స్వామీనాథన్ శత జయంతి సభ లో వక్తల పిలుపు

మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర నాయకులు కేశవరావు

ప్రజాశక్తి - యడ్లపాడు

పోపూరి రామారావు 6వ వర్ధంతి, హరిత విప్లవ ఆద్యుడు ఎం.ఎస్. స్వామీనాథన్ శత జయంతి సభ యడ్ల పాడు, పి.ఆర్.విజ్ఞాన కేంద్రంలో నూతలపాటి కాళిదాసు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై. కేశవరావు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం రైతు ఉద్యమంలో పోపూరి రామారావుతో పని చేశామని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. రైతు సంఘం నాయకులు కొరిటాల సత్యనారాయణ ఆధ్వర్యంలో రైతాంగ ఆత్మహత్యలకు వ్యతిరేకంగా ప్రత్యేక వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరినా అంగీక రించకపోవ డంతో రైతు సంఘాన్ని ఏర్పాటు చేసి వారి సమస్యలను అధ్యయనం చేయడంలో రామారావు కీలక పాత్ర వహించా రన్నారు. గుంటూరు జిల్లాలో జరిగిన మిర్చి రైతుల పోరాటంలో, ఒంగోలులో జరిగిన పొగాకు రైతుల ఉద్యమంలో, రాష్ట్ర రైతాంగ సమస్యలు, ఆనాటి గుంటూరు జిల్లాలో రైతాంగ సమస్యలపై సమగ్రంగా చర్చించారని తెలిపారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షులుగా అన్ని రైతాంగ ఉద్యమాలలో ముందుండి నడిపించారన్నారు. ఎం.ఎస్. స్వామినాథన్ ఈ దేశంలో ఆకలి చావుల నుండి ప్రజలను రక్షించడం కోసం ఆహార రంగంలో స్వయం సమృద్ధిని సాధించడం కోసం హైబ్రిడ్ విత్తనాలు, శాస్త్ర సాంకేతిక విప్లవం ద్వారా దిగుబడులను పెంచి ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించారన్నారు. తిరిగి ప్రభుత్వం వ్యవసాయ కమిషన్‌ను డాక్టర్ ఎం.ఎస్ స్వామినాథన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిందని, ఆ కమిషన్ రైతాంగ సమస్యలను, ఆత్మహత్యలను పరిశీలించి రైతుల అప్పుల కారణాలను గుర్తించి అద్భుతమైన ఫార్ములాను తయారు చేసి ప్రభుత్వం ముందు ఉంచిందన్నారు. పంటల సమగ్ర పెట్టు బడులకు 50శాతం కలిపి గిట్టుబాటు ధర నిర్ణయించాలని సిఫార్సు చేశారని తెలిపారు. ప్రభుత్వం ఆయనకు భారత రత్న ఇచ్చింది కానీ ఆయన సిఫార్సులను మాత్రం అమలు చేయలేదనీ, ఇది వారినీ, బారత రైతాంగాన్ని అవమానించ డమేనని అన్నారు. రైతుల పోరాటాలను అణిచి వేయడానికి మోడీ దుర్మార్గంగా వ్యవహరించారని 3 లక్షల మంది రైతు లు పోరాడుతుంటే వారికి నీరు, విద్యుత్ లేకుండా ఆటంక పరచినా డిల్లీ కార్మిక వర్గం అండగా ఉండి పోరాటాన్ని నడిపించిందని గుర్తు చేశారు. ఎవ్వరూ రాకుండా రోడ్లపై మేకులు కొట్టారని, బాష్పవాయువు ప్రయోగించి, లాఠీచార్జీ చేసి అనేక విధాల అణచివేతలకు గురిచేశారన్నా రు. 13 నెలలు పాటు సాగిన ఆ ఉద్యమంలో 740 మంది అమరు లయ్యా రన్నారు. ప్రభుత్వాలు భూములను కార్పోరేట్లకు అప్పగించి కార్పోరేట్ వ్యవసాయం చేయించాలని ప్రయ త్నిస్తున్నాయనీ, అది మన దేశానికి తీవ్రనష్టం తెస్తుందని అన్నారు. రైతులతో కూడిన సహకార సేద్యం ద్వారా ప్రజల కు అవసరమైన పంటలను పండించుకుంటూ వ్యవసా యాన్ని కాపాడు కోవాలన్నారు. అమెరికా ప్రభుత్వం విధిం చే పన్నులకు భారత రైతాంగం తల్లడిల్లిపోతోందని ఏ పంట కు కనీస మద్దతు ధర అమలు కాని పరిస్థితి ఏర్పడిం దన్నారు. దీనికి నిరసనగా దేశంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆద్వర్యంలో క్వింట్ ఇండియా డే సందర్భంగా ఈనెల 13న క్విట్ కార్పోరేట్ నిర్వహిస్తున్నామనీ, ఆ సందర్భంగా జరిగే ప్రదర్శనలో రైతులు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. రైతాంగ సమస్యలపై చివరి కంటా పని చేసిన రామారావుని ఆదర్శం గా తీసుకొని ఈనాటి యువత పని చే య ా ల న్నా ర ం .

స్వామినాథన్, పోపూరి రామారావు చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

ఆలోకం పెద్దబ్బాయి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల సంఖ్యలతో నిమిత్తం లేకుండా ప్రజల సమస్యలను లేవనెత్తడం, పాలకు లను ప్రశ్నించడం కమ్యూనిస్టులేనన్నారు. ప్రొఫెసర్ వేణు గోపాలరావు మాట్లాడుతూ స్త్రీ లేనిదే వ్యవసాయం లేదని చెప్పిన వ్యక్తి స్వామినాథన్ అన్నారు. ఆహార పంటల ఉత్ప త్తుల కోసం మహిళలకు ఆస్తి హక్కు ఉండాలని చెప్పిన వారిలో స్వామినాథన్ ఒకరనీ, వారు చేసిన సేవలను కొని యాడారు. గిట్టుబాటు ధరల కోసం కృషి చేస్తే ఆ సిఫార్సుల అమలు కోసం కృషి చేసిన వ్యక్తి పోపూరి రామారావు అని కొనియాడారు. సభలో కౌలురైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షు లు వై.రాధాకష్ణ, పోపూరిసుబ్బారావు, సిహెచ్ సృజన, గోగడ హరిబాబు, బి.పీటర్, కె.రోశయ్య, ఆలోకం సుబ్బారావు, కల్లూరి రామారావు, ముత్తవరపురామారావు, పేరు బోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా క్యూబా సంఘీ భావ నిధికి పిలుపు ఇవ్వగా రూ. 5410లు అందించారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

చదవడం, రాయడం నేర్పించండి

కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జాతీయ నూతన విద్యా విధానం ప్రకారం ప్రతి విద్యార్థికి రాయడం, చదవడం, ప్రాథమిక గణితం నేర్పించాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జాషువా సమావేశ మందిరంలో వికసిత్ భారత్ కోసం మానవ వనరుల అభివృద్ధి (పాఠశాల విద్య - భవి ష్యత్తుకు పునాది) కార్యక్రమంపై జిల్లా స్థాయి వర్క్‌షాప్ నిర్వ హించారు. ఉపాధ్యాయులు సిలబస్ పూర్తి చేయాలనే ఆలోచన తో విద్యార్థులకు ప్రాథమిక అంశాలను నేర్పించడం నిర్లక్ష్యం చేయొద్దన్నారు. నాణ్యమైన విద్య, విలువలతో కూడిన విద్య నేర్పి స్తూ సామాజిక మీడియా ప్రభావం విద్యార్థుల మీద పడకుండా చూడాలన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పదవ తరగతి లో మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. వర్క్ షాపులో విద్యార్థులను రేపటి మానవ వనరులుగా తీర్చి దిద్దేం దుకు అవసరమైన సలహాలను ఉపాధ్యాయులు, ఎంఈవో లు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యుల నుంచి స్వీకరించారు. జెడ్‌పి ఈవో జ్యోతిబసు, డీఈవో చంద్రకళ, డిఎంహెచ్వో రవి, డిప్యూటీ డీఈఓలు సుబానీ, యేసుబాబు, ఎంఈవోలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎరువుల నిల్వలు పరిశీలిస్తున్న ఏడిఏ హనుమంతరావు

ఎరువుల అమ్మకాలు నిలుపుదల

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఈపూరు, కొండ్రముట్ల,ఎ ముప్పాళ్ళ గ్రామాలలోని ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, విత్తనాల దుకాణాలను జిల్లా వ్యవసాయ కార్యాలయ ఏడిఏ హనుమంతరావు సోమ వారం తనిఖీలు చేపట్టారు. ఆయా దుకాణాల తనిఖీలలో ఎరువులకు సంబంధించి స్టాక్ రిజిస్టర్లు, బిల్‌బుక్స్, గోదాముల లో ఉన్న స్టాక్‌లను పరిశీలించి ఓ ఫారం ఉండి లైసెన్స్‌లో ఇంక్లూషన్ చేయని 9.248 టన్నులు, రూ.79,907లు విలువ కలిగిన ఎరువులను స్టాప్ సేల్స్ ఇవ్వటం జరిగిందని ఏడిఏ తెలిపారు. పురుగుమందులకు సంబంధించి పీసీలు స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. దుకాణాల నిర్వాహకులు ప్రతి రైతు కు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని మొబైల్ నెంబర్‌ను నమోదు చేయాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు ఉంటాయన్నారు. ఆయనతోపాటు ఏఓఆర్ రామారావు ఉన్నారు.

ప్లాస్టిక్ నిర్మూలనతో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలో 'స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా పెట్లూరివారిపాలెం గ్రామపరిధిలోని ఏఎం.రెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి, ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలు, వనరుల క్షీణత జీవవైవిధ్యంపై ప్రతికూల ప్రభావాలను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.భార్గవ్ భూషణరావు, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం ద్వారా వచ్చే పర్యావరణ ఆరోగ్య ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.అశోక్‌కుమార్ రెడ్డి, ఎం.హేమశ్రీ, డాక్టర్ ఎస్.డి. ఫిరోజ్, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి, ఇతర అధికారులు

సమస్యలు సత్వరమే పరిష్కరించండి

కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి-పల్నాడు

జిల్లా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) వేదికలో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ ఎస్) ద్వారా జిల్లా నలుమూలలు నుండి వచ్చిన అర్జీదారులు నుండి అర్జీలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వ హించిన పిజిఆర్ఎస్‌లో 131 అర్జీలు అందాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటి జాప్యానికి తావులేకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కార తీరు ఉండాలని అన్నారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. సమస్యలు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబందిత శాఖకు పరిష్కారం కోసం పంపాలని అధికారులకు కలెక్టరు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - నరసరావుపేట

సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు, మోసం లాంటి సమస్యలకు సంబంధించి 90 ఫిర్యాదులు అందాయని. వీసా ఇప్పిస్తానని 2022వ సంవ త్సరంలో దఫాల వారీగా రూ.12లక్షల 50వేలు తీసుకుని వీసా ఇప్పించకుండా, డబ్బులు తిరిగి ఇవ్వకుండా మూడేళ్ళ గా ఇబ్బందిపెడుతున్న ముప్పాళ్ల మండలం మాదల గ్రామానికి చెందిన రావిపాటి మధుపై గురజాల మండలం మాడుగుల వాసి ఉన్నం వెంకట్రావు ప్రజా పరిష్కార వేదిక లో ఫిర్యాదు చేసారు. మాచర్ల పట్టణం కృష్ణ బలిజ కాలనీకి చెందిన ఘంటా సుజాత వద్ద ఆర్ఎంపి వైద్యుడు తంగెళ్ల వెంకటేశ్వర్లరాజు నాలుగేళ్ల కిందట అవసర నిమిత్తం 59 గ్రాముల బంగారం తీసుకొని ఇప్పటి వరకు ఇవ్వకుండా బెదిరిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. కారంపూడి మండలం పెద్ద కొదమగుండ్ల గ్రామానికి చెందిన చింతా శ్రీనివాసరావు నరసరావుపేట మండలం ఇస్సపాలెం గ్రామ శివారులోని ఆర్ఆర్ డెవలపర్స్ వెంచర్‌లో వాయిదా పద్ధతి లో ప్లాట్ కొనుగోలు చేసి నెల ఇఎమ్ఐ కట్టని కారణంగా ఆ సంస్థ వారు అగ్రిమెంట్ రద్దు చేసి అప్పటి వరకు కట్టిన సొమ్ము ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని సంస్థపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినుకొండ పట్టణానికి చెందిన తామండ్రు శ్రీనివాసరావు తన కుమారుడు పూర్ణ చంద్రరావుకు తనకున్న ఆస్తి మొత్తం ఇవ్వగా భార్యలేని తనను చూడకుండా ఇబ్బందులు పెడుతూ తనను వేధింపులకు గురి చేస్తున్నాడని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పీ జె.వి.సంతోష్, క్రైమ్ అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి ఎం. వెంకట రమణ పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్‌పి కంచి శ్రీనివాసరావు

విద్యార్థులతో స్కూల్ యాజమాన్యం

రాష్ట్ర స్థాయి చెస్ టోర్నమెంట్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అండర్-6 బాల బాలికల రాష్ట్ర స్థాయి చెస్ టోర్న మెంట్‌లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటి ద్వితీయ స్థానం సాధించారని ఇంటర్నేషనల్ ఢిల్లీపబ్లిక్ స్కూల్ చైర్మన్, మధర్ థెరిస్సా మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ నాగోతు ప్రకాశరావు ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 10న అమరావతిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో రాష్ట్ర స్థాయిలో అండర్-6 బాలబాలికల విభా గంలో జరిగిన చెస్ టోర్నమెంట్‌లో రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన చెస్‌లో ప్రతిభావంతులైన మధ్య జరిగిన పోటీలో తమ విద్యార్థులు ఏకాగ్రత, వ్యూహం పట్టుదలతో ప్రతిభను చాటారని కొనియాడారు. ఈ సందర్భంగా నరస రావుపేట మండలం కేసానుపల్లి గ్రామ పరిధిలోని స్కూల్ లో ఏర్పాటు చేసిన అభినందన సభలో స్కూల్ డైరెక్టర్ నాగోతు సబితా మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యతో పాటు ఆటపాటలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నా మన్నా రు. చెస్‌లో ప్రత్యేక శిక్షణ నేపథ్యంలో తమ విద్యా ర్థులు రాష్ట్రస్థాయి పోటీలో ద్వితీయ స్థానం సాధించడం సంతోషం గా ఉందన్నారు. ప్రిన్సిపల్ రేఖా పూలేఖర్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి అని పత్తిపాడు మండల ఆటో డ్రైవర్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేసింది. ఈమేరకు ఆటో కార్మికులు సోమవారం జరిగిన పి.ఇ.ఆర్.ఎస్.లో తహశీల్దార్ సుజాతకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ప్రతిపాడు నాయకులు కె.ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, దీంతో ఆటో కార్మికులకు ఉపాధి తగ్గుతుందని, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు. ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు లేక నిరుద్యోగులు అనేక మంది వ్యవసాయం లాభసాటి లేక యువత ప్రైవేట్ ఫైనాన్సర్ల వద్ద అప్పు చేస, బ్యాంకుల వద్ద లోను ద్వారా ఆటోలు కొనుగోలు చేసి ప్రతినెలా కిస్తీలు చెల్లిస్తూ పిల్లల్ని చదివించు కుంటూ కుటుంబం పోషించుకుంటూ రాష్ట్రంలో సుమారు పది లక్షల కుటుంబాలు స్వయం ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే ఆటో కార్మికులకు బాడుగలు తగ్గుతాయన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయాలి డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకం కింద 25000 ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్‌పై విధించిన దిగుమతి ఎగుమతి సుంకాలు, వ్యాట్, ఈ చలానాలు 2019లో గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 21 వల్ల అన్ని రకాల ఫీజులు పెనాల్టీలు ఇన్స్యూరెన్స్ ప్రీమియం పెంచారని దీనివలన ఆటో కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని వాహన కొనుగోలుకి బ్యాంకుల ద్వారా నాలుగు లక్షల రూపాయలు సబ్సిడీ తో కూడిన వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని,మండల కేంద్రాలలో ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, జీవో నెంబర్ 21 రద్దు చేయాలని అన్ని రకాల ఫీజులు పెనాల్టీలు తగ్గించాలని లేనిపక్షంలో దశల వారి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

తహసీల్దార్ సుజాతకి వినతి పత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

స్మార్ట్ మీటర్లతో ప్రజలపై పెను భారం

ప్రజాశక్తి - తాడికొండ

ఆదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించడంతో ప్రజలపై ప్రజలపై పెనుభారం పడుతుందని రైతు సంఘం మండల కార్యదర్శి చింతల భాస్కరరావు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఉన్న విద్యుత్ కార్యాలయంలో స్మార్ట్ మీటర్ అమర్చడాన్ని వ్యతిరేకస్తూ సంతకాలు సేకరించి జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావుకు అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి గత వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లకు ఒప్పందాలు చేసుకుని, అదాని సంస్థకు టెండర్లను అప్పగించారని అన్నారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ నాయకులు స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చారని, నేడు అధికారంలోకి వచ్చి స్మార్ట్ మీటర్లను బిగించాలని ఆదేశాలు ఇవ్వటంతోపాటు, స్మార్ట్ మీటర్ల ఒప్పందాలను రద్దు చేయకుండా వాటిని కొనసాగించడం రాష్ట్రప్రజలను నమ్మకద్రోహం చేయడమే అవుతుందని అన్నారు. గృహాలకు స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని, షాపులు, సంస్థలకు పెట్టిన మీటర్లు తొలగించాలని, సర్దుబాటు చార్జీలు పూర్తిగా రద్దు చేసి బిల్లులు తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బాణావత్ భద్రయ్య, జోషి, రైతులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న నేతన్నలు

మంగళగిరిలో చేనేతల భారీ ర్యాలీ

ప్రజాశక్తి - మంగళగిరి

చేనేత రంగాన్ని ప్రోత్సహిస్తూ వారికి ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం మంగళగిరిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో చేనేత వృత్తి దారులు, కళాకారులు, చేనేత కుటుంబ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు. ర్యాలీ శ్రీభావనారుషి స్వామివార్ల దేవస్థానం వద్ద నుంచి హుస్సేన్ కట్ట, మిద్దె సెంటర్, మెయిన్ బజార్ మీదుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం వరకు జరిగింది. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన నేతన్నల జీవితాల్లో వెలుగుతు నింపిన సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు టి.జానకి దేవి, ఏపీ ఎంఎస్ ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, టిడిపి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు వంగర హనుమాన్, నియోజవర్గ బిసి నాయకులు కె.అంకమ్మరావు, జి.ధనుంజయ రావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

టిడ్కో నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

టిట్కో కాలనీ వాసుల సమస్యల పరిష్కరించాలని సిపిఎం నాయకులు కె.బాబుప్రసాద్ సోమవారం తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో నిర్మించిన టిడ్కో గృహాలను అసంపూర్తిగా వదిలేయడంతో అక్కడి నిర్వాసితులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. పట్టణానికి 2 కిలోమీటర్ల దూరంలో నిర్మితమైన టిడ్కో గృహాల్లో ప్రస్తుతం 300 మంది లబ్ధిదారులు నివసిస్తున్నారని, అక్కడ మౌలిక సదుపాయాలు అంతంత మాత్రంగా ఉన్నాయన్నారు. గృహాలకు చేరడానికి పక్కా రహదారి కూడా లేదన్నారు. ప్రభుత్వ పాలసీలు పొందే విధంగా అక్కడ నిర్వాసితులకు పెన్షన్లు మంజూరు చేయాలని, ఇంటి వద్దకే రేషన్ సరఫరా చేయాలని, అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటు, 108 సేవలు అందించాలని, అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాలలో నిర్మించాలని, స్థానిక నిర్వాసితులకు మ్యాపింగ్ ద్వారా రికార్డులలో పేర్లు నమోదు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు చెప్పారు. అంతేకాకుండా అసంపూర్తిగా వదిలేసిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి చేయాలని, విద్యుత్, నీటి సరఫరా లైన్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ హుస్సేన్ వలి, టిడ్కో కాలనీ అభివీద్ధి కమిటి నాయకులు కె.శ్రీనుబాబు, షేక్ నాగూర్ పాల్గొన్నారు.

తహశీల్దార్ గోపాలకృష్ణకు వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

త్వరలో డ్వాక్రా మహిళల స్మార్ట్ స్ట్రీట్ బజార్లు

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు నగరంలో త్వరలో డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో స్మార్ట్ స్ట్రీట్ బజార్లు ఏర్పాటు చేయనున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం కాకాని రోడ్ వై జంక్షన్ నుండి ఆటోనగర్ వరకు స్మార్ట్ బజార్ ఏర్పాటుకు ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళలను ఆర్థికంగా ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు వారి ఉత్పత్తుల విక్రయానికి స్మార్ట్ స్ట్రీట్ బజార్లు ఏర్పాటు చేయడానికి నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా గుంటూరు నగరంలో పలు ప్రాంతాలను పరిశీలించి, అనుకూలమైన ప్రాంతాన్ని బజార్ల ఏర్పాటుకు ఫైనల్ చేస్తామని తెలిపారు.స్మార్ట్ స్ట్రీట్ బజార్లలో మెప్మా ద్వారా శిక్షణ పొందిన డ్వాక్రా మహిళలకు షాప్‌లు కేటాయిస్తామన్నారు. అనంతరం స్తంభాల గరువులోని షాదీఖానాని పరిశీలించి, అందులో ఉన్న నిర్మాణ దారులకు నోటీసులు జారీ చేయాలని, వారు ఇచ్చే వివరణ మేరకు చర్యలు తీసుకోవాలని సిటి ప్లానర్‌ని ఆదేశించారు. పర్యటనలో సిటి ప్లానర్ రాంబాబు, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, డిసిపి సూరజ్‌కుమార్, ఏసిపి రెహ్మాన్, డిఈఈ హనీఫ్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

కాకాని రోడ్డు వైజంక్షన్‌లో పరిశీలిస్తున్న కమిషనర్

తహసీల్దార్ కార్యాలయం వద్ద కూర్చొని ఆందోళన చేస్తున్న మహిళలు

వచ్చిన అర్జీలు పదే పదే వస్తున్నాయి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఒక సమస్య పై అధికారులకు సోమవారం జరిగే పి.జీ.ఆర్.ఎస్. కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యపై అర్జీ పెడుతున్నారవి, పరిష్కారం కాకుండా ఇచ్చిన గడువుకి పరిష్కారం కాక పోవడం చేత వారు మళ్ళీ మళ్ళీ అయితే కలెక్టర్ కార్యాలయం లేదంటే మండల తహశల్దార్ కార్యాలయం చుట్టూ ప్రజలు ప్రదక్షణలు చేస్తున్నారు. ఎన్ని సార్లు పెట్టిన సమస్య పరిష్కారం చూపడం లేదని కలెక్టర్ కార్యాలయంలో పెట్టినా మరలా మండల కార్యాలయంకి వస్తుంది, వారు తప్పుడు నివేదిక లేదా నిర్దేశించిన గడువుకి చూసి పరిష్కారం చూపక పోవడంతో వారు మళ్ళీ వచ్చి ఆందోళన లాంటివి చేస్తున్నారు. అలాంటిదే సోమవారం ప్రత్తిపాడు మండలం కేంద్రంలో జరిగిన పి.జీ.ఆర్.ఎస్ కార్యక్రమంలో యనమదల గ్రామస్తులు వారికి ఆరు అడుగుల రోడ్డు కోసం ఒక సంవత్సరం నుండి పక్కన ఉన్న అపార్ట్ మెంట్ వారు ఆక్రమించు కొంటున్నారు మాకు దారి లేదు అని కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన అవి పరిష్కారం కాకపోవడంతో వారు మరల కలెక్టర్ కార్యాలయంలో పెడితే మండల కార్యాలయానికి అర్జీలు వస్తున్నాంయని తహశీల్దార్ కార్యాలయంలో జరిగే పిజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేస్తున్నారు. అయితే గత అర్జీ పెట్టీ మరల సోమవారం వస్తె ఎలా అని తహసీల్దార్ వారిని ప్రశ్నించగా పక్కన ఆక్రమించుకున్న వారు గోడలు కడుతున్నారు రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్నారు అని వారు తెలిపారు. అర్జీలకు పరిష్కారం చూపడం లేదని వారు వాపోతున్నారు.

దేశ చిత్రపటం ఆకారంలో ఏర్పడిన విద్యార్థులు

విద్యార్థులు జాతీయత భావాన్ని కలిగి ఉండాలి

ప్రజాశక్తి - పెదకాకాని

విద్యార్థులు విద్యార్థి దశ నుండే జాతీయత భావం కలిగి ఉండాలని సెయింట్ జోసెఫ్ సీబీఎస్ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ డాక్టర్ సంధ్యారాణి అన్నారు.త్వరలో రానున్న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులచే భారతదేశ చిత్ర పటం లాగా ఏర్పడి మానవహారంగా నిలిచి తమ జాతీయతా భావాన్ని ఎలుగెత్తి చాటారు. విద్యార్థులు అందరూ వందేమాతర నినాదాలతో పాఠశాల ప్రాంగణమంతా హెూరెత్తించి జాతీయత భావాన్ని చాటారు. భారతదేశం లౌకిక రాజ్యమని కుల మత జాతి వర్గ విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ జాతీయతను చాటుకోవాలని సంధ్యారాణి తెలిపారు.

అర్జీలు స్వీకరిస్తున్న మేనేజర్ విల్సన్ జయకర్

కమిషనర్ పిజిఆర్ఎస్‌కు మూడు అర్జీలు

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం మూడు అర్జీలు దాఖలయ్యాయి. మున్సిపల్ మేనేజర్ వెల్లడించిన వివరాల ప్రకారం కుళాయిలు ఉన్నప్పటికీ నీటి సరఫరా లేదని, నీటి సరఫరా లేకుండా వసూలు చేస్తున్న నీటి పన్ను రద్దు చేయాలని, పట్టణంలో ఆక్రమణలు తొలగించాలని కోరుతూ అర్జీలు వచ్చినట్లు చెప్పారు. వాటిని పరిశీలించి నిర్ణీత సమయంలో చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్వో రాంప్రసాద్, ఎంహెచ్ఓ ఏసుబాబు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ పిజిఆర్ఎస్‌కు 15 అర్జీలు...

స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 15 అర్జీలు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు. వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి నాలుగు, పోలీస్ శాఖ 4, పురపాలక సంఘం 3, ఇరిగేషన్ 2, మెడికల్, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించి ఒక్కో అర్జీ చొప్పున దాఖలయ్యాయి. అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ సంజన సింహా వెల్లడించారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

251వ రోజు కొనసాగిన రిలే దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 251 రోజులకు చేరుకున్నాయి. దీక్షలను సీఐటీయూ పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, కేసీవర్క్స్ యూనియన్ కార్యదర్శి కూరపాటి స్టీవెన్, ఎమ్మెల విశాలాంధ్ర ప్రారంభించారు.

పేపర్ చదువుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

పుస్తక పఠనాన్ని అలవరుచుకోండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవరుచుకోవాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని జిల్లా గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సోమవారం సందర్శించారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియా వలన పుస్తకాలు చదివే వారి సంఖ్య రోజు రోజుకూ తగ్గిపోతుందని అన్నారు. పుస్తకాలు చదవటం వలన విజ్ఞానం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

విజయపురిసౌత్‌లోని డౌన్ మార్కెట్‌కు చెందిన మత్స్యకారుడు దోనె ధనరాజు(40) ఇటీవల అనుపు జలాశయంలో చేపల వేటకు వెళ్లి గల్లంతై మృతి చెందాడు. స్థానిక మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు మృతుడి భార్య రాజేశ్వరికి సొసైటీ తరపున రూ.6వేలను అందజేశారు. తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో చేపల భూలోక, అప్పారావు, దేవుడు, సింహాద్రి పాల్గొన్నారు.

హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపిడిఒ, ఎస్ఐ

ఇంటింటికి త్రివర్ణ పతాకం

ప్రజాశక్తి - అచ్చంపేట

మండల కేంద్రమైన అచ్చంపేటలో అధికారులందరూ కలిసి హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు తహశీల్దార్ కె.శ్రీనివాసరావు, ఎంపీడీవో ఏ.రమేష్, ఎస్ఐ కే.వెంకటేశ్వర్లు మండలస్థాయి అధికారులు అందరూ కలిసి జాతీయ జెండాను చేత పట్టుకొని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. రానున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగుర వేయాలంటూ అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో, తహశీల్దార్, వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు, వెలుగు సిబ్బంది వ్యవసాయ అధికారులు గ్రామ సేవకులు పాల్గొన్నారు

పంట పొలాలలో పచ్చదనం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా :నరసరావుపేట మండలం అల్లూరివారిపాలెం, పాల పాడు గ్రామాలలో రైతులు పంటల సాగుకు ముందు పచ్చి రొట్ట ఎరువుల పంటలు సాగు చేపట్టారు. జూన్‌లో కురిసిన తొలకరి వర్షాలకు భూమి సారం పెంచేందుకు జనుము, జీలుగ వంటి పచ్చిరొట్ట విత్తనాలు చల్లారు. దీంతో ఆయా గ్రామాల్లో ఎక్కడ చూసినా ప్రస్తుతం జనుము, జీలుగ పైరు తో పొలాలు పచ్చదనాన్ని సంతరించుకున్నాయి. అడపా దడపా కురుస్తున్న వర్షాలతో వరి సాగు చేయనున్న రైతులు దమ్ము చేసి అనంతరం వరి సాగు చేపట్టనున్నారు. పంట పొలాలలో పరుచుకున్న పచ్చదనం చూసి రైతులు, ఆయా మార్గంలో వెళ్లే ప్రయాణికులు ఆహ్లాదాన్ని ఆస్వాదిస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రుణాలు ఇచ్చి రైతులను ప్రోత్సహించండి


జువ్వా రామారావును అభినందిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్, ఇతరులు

ప్రజాశక్తి - అచ్చంపేట

వేల్పూరు సొసైటీని లాభాల బాటలో నడిపిస్తూ రైతులకు సకాలంలో రుణాలు ఇచ్చి తిరిగి చెల్లించే విధంగా రైతులను ప్రోత్సహించాలని స్థానిక ఎమ్మెల్యే భాష్యంప్రవీణ్ నూతనంగా ఎన్నికైన కమిటీకి సూచించారు. సోమవారం అచ్చంపేట మండలం ఏల్పూరులో సొసైటీ చైర్మన్ జువ్వా రామారావు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు క్రోసూరు నాలుగురోడ్ల సెంటర్ నుండి వేల్పూర్ వరకు ట్రాక్టర్లు ద్విచక్ర వాహనతో టిడిపి అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు అనంతరం కమిటీ సభ్యుల చేత ప్రమాణాలు చేయించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో భాగంగా రైతులకు అన్నదాత సుఖీభవ నగదు వారి ఖాతాలో జమ చేసిం దన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు అభివద్ధి ధ్యేయంగా రైతే రాజు అనే నినాదంతో చంద్రబాబు పని చేస్తున్నారన్నారు. రైతుల అభ్యున్నతి కోసం కొత్త ప్రణాళికలు తీసుకువస్తూ వ్యవసాయంలో నూతన విధానాలను అధికా రులు రైతులకు తెలియజేస్తున్నారన్నారు. అనంతరం డైరెక్టర్లుగా పాటిబండ్ల వెంకటేశ్వర్లు కుంభలక్ష్మణ్ ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో సంఘం డైరీ మాజీ చైర్మన్ కిలారి రాజన్‌బాబు, కంచేటి సాయిబాబు, షేక్ నూర్జహాన్, రాణి, ఎన్.ఆశీర్వాదం ఎన్.వెంకటేశ్వర్లు, జి.కోటేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు పాపిరెడ్డి, అచ్చంపేట పిఎస్ అధ్యక్షులు కే.కోటేశ్వరరావు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన టిడిపి నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు

పల్నాడు జిల్లాలో ఎడతెరిపి లేని వర్షాలు

మెట్ట పైర్లకు మేలు, ఊపందుకున్న వరి నాట్లు

జిల్లాలో 376.0 మి.మీ వర్షపాతం నమోదు

ఈదురు గాలులతో కూడిన వర్షం

భారీ వర్షానికి జలమయమైన రోడ్డు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో ఆదివారం రాత్రి, సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి జనజీవనం అస్తవ్యస్థమైంది. రోడ్లపైకి వరద నీరు చేరడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కొన్ని చోట్ల మోస్తరు వర్షం కురుస్తూ వర్షపు నీరు రోడ్డుపై చేరు కున్నాయి. జులైలో కురిసిన వర్షాలతో మెట్ట పంటలైన పత్తి, కంది, పెసర, మినుము, పచ్చిరొట్ట పైర్లు పచ్చబడ్డాయి. భూమిలో తేమశాతం పెరిగినందున పైర్లు ఏపుగా పెరగనున్నాయి. జూన్, జూలైలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ నాగార్జున సాగర్ జలాశయంలో ఆశించిన మేర నీటి లభ్యత ఉన్న నేపథ్యంలో నీటి వనరులు ఉన్న రైతులు ముందస్తు నార్లు పోసుకుని నాట్లు వేస్తున్నారు. ప్రస్తుతం జోరుగా వర్షాలు కురుస్తుండటంతో పొలాల్లో నీరు చేరడంతో జిల్లాల్లో వరినాట్ల పనులు జోరుగా సాగుతున్నాయి. అయితే, ముంపు ప్రాంతాల్లోని పత్తి చేలల్లో నీరు నిల్వ చేరి పైర్లు దెబ్బతింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎడతెరిపిలేని వర్షాల వల్ల పత్తి, కంది, ఇతర మెట్ట పంటల్లో కలుపు ఏపుగా పెరిగి పంటకు నష్టం వాటిల్లుతుందని ఆందోళన చెందుతున్నారు. పంటలు నీట మునిగితే వర్షాలు ఆగిపోగానే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచిస్తున్నారు. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా ముసురు వానలు కురుస్తుండటంతో పలు లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు చేరి పత్తి చేలల్లో నీళ్లు నిలుస్తున్నాయి. ఈ వర్షం వల్ల మెట్ట పైర్లకు మేలు జరుగుతుండగా, వరి సాగు పనులు ఊపందుకున్నాయి. సోమవారం సాయంత్రం కుండపోత వర్షానికి పట్టణాలు, గ్రామాల్లోని వీధులు, అంతర్గత రోడ్లన్నీ బురదమయంగా మారాయి. చల్లటి వాతావరణం, ఏకధాటిగా వర్షం పడుతుం డటంతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముందని వైద్యులు సూచిస్తున్నారు.

వర్షంలో చిరు వ్యాపారి

అభివృద్ధి పనులకు ప్రాధాన్యత : ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు కోబాల్డ్‌పేట్ ప్రాంతం అభివృద్ధి పనులకు నోచుకోక వెనుకబడిన ప్రాంతంగా ఉందని ఈ ప్రాంతం అభివృద్ధికి కృషి చేస్తామని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం కోబాల్డ్‌పేటలో రెండు ప్రధాన అభివృద్ధి పనులకు మాధవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ 3వ లైన్ నుండి 1వ లైన్ వరకు, కోబాల్డ్‌పేట్ మెయిన్ రోడ్ వెస్ట్ సైడ్ వరకు సిసి డ్రెయిన్ కల్వర్టుల నిర్మాణానికి రూ.26.60 లక్షలు, అదే విధంగా హవామంజిల్ నుండి పరిమళ మెడికల్ షాప్ వరకు సిసి డ్రెయిన్, కల్వర్టుల నిర్మాణానికి రూ. 28.20 లక్షలతో చేపట్టనున్న పనులకు శంకుస్థానన చేశారు. కోబాల్డ్‌పేట్‌లో ప్రధానంగా ఉన్న కుక్కల సమస్య, బ్లాక్ అయిన డ్రెయిన్ల సమస్యలు, ఎలిమెంటరీ స్కూల్స్ దగ్గర పిల్లల భద్రత కోసం స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు వంటి అంశాలను మేయర్ దృష్టికి తీసుకెళ్లాము. వీటన్నింటికీ త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి

"కూటమి ప్రభుత్వం ప్రతి మారుమూల ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తోంది. కోబాల్డ్‌పేట్ ఇక వెనకబడిన డివిజన్ కాదుఅభివద్ధి, ఆధునిక సౌకర్యాల దిశగా దూసుకు పోతుంది," అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. కార్యక్రమంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర, తాళ్ళ వెంకటేశ్ యాదవ్,షేక్ అన్వర్, మానుకోండ శివ ప్రసాద్, బూసి రాజలత, సుభాని, ముఘ్వా వేణు, గుట్టం ప్రసాద్, ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటోను వితరణ చేస్తున్న మాజీ వైస్‌ఎంపీపీ తోట శ్రీరాములు

విద్యార్థులకు ఆటో వితరణ

ప్రజాశక్తి - నాదెండ్ల

నాదెండ్ల మండలం సంకురాత్రిపాడుకి చెందిన దివంగత విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు తోట వెంకటసుబ్బయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, మాజీ వైస్‌ఎంపీపీ తోట శ్రీరాములు (పూర్వవిద్యార్థుల సంఘం కార్యదర్శి) స్థానిక జడ్పీ పాఠశాల విద్యార్థుల ప్రయాణ అవసరాలకు రూ. లక్ష వ్యయంతో ఆటోను కొనుగోలు చేసి వితరణగా సోమవారం అందజేశారు. యడ్లపాడు మండలం చెంఘీజ్ ఖాన్‌పేట, సంతపేట నుంచి రోజు పాఠశాలకు నడిచి వస్తున్న విద్యార్థుల ఇబ్బందిని గమనించిన తోట శ్రీరాములు ఈ సౌకర్యం కల్పించారు. దాతను ప్రధానోపాధ్యాయుడు జానకీధరరావు, గ్రామస్తులు అభినందించారు.

వర్షానికి రోడ్డుపై నీరు చేరిన పట్టణంలోని ఓ వీధి

మాచర్లలో వర్షాలు

లోతట్టు ప్రాంతాలు జలమయం

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల చుట్టు పక్కల ప్రాంతాల్లో ఈనెల ఆరంభం నుండి వర్షాలు కురుస్తున్నాయి. వర్షాకాలం ప్రారంభానికి ముందే వర్షాలు కురిసి ఆ తరువాత వర్షాకాలం ప్రారంభమైన తరువాత వానలు పడలేదు. ఈనెల ఆరంభం నుండి మాత్రం ఓ మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసాయి. ఆదివారం నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. దాంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఈనెల 3వ తేదీన 11మి.మీ, 5న 7.6 మి.మీ, 8న 25.4 మి.మీ, 11న 16.7 మి.మీటర్ల వర్షపాతం నమోదు అయింది.

కబడ్డీ విజేతలకు మెడల్స్, షీల్డ్ బహూకరణ

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కురం సౌభాగ్య మెమోరియల్ సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో మండల స్థాయిలో కబడ్డీ పోటీలు శుక్రవారం స్థానిక శాంతినికేతన్ జూనియర్ కళా శాలలో జరిగాయి. ఈ పోటీలలో మండలంలోని వివిధ పాఠశాలల నుంచి 8 టీమ్‌లు పాల్గొన్నారు. మొదటి స్థానంలో ఏపీ మోడల్ స్కూల్ టీం, రెండవ స్థానంలో హోలీ ఫ్యామిలీ స్కూల్ టీంలు విజయం సాధించాయి. విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహిం చాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించినట్లు స్థానిక సీనియర్ వ్యాయామం ఉపాధ్యాయులు కుర్రం శివరామ శేషయ్య వారి తల్లి పేరున ఈ క్రీడలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలలో ప్రథమ ద్వితీయ స్థానా లలో విజేతలకు బహుమతులను అందజేశారు. రెండవ స్థానంలో గెలుపొందిన టీం హోలీ ఫ్యామిలీ స్కూల్ క్రీడా కారులను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సిస్టర్ సునీత, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.పిచ్చిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

రాజధాని అసైన్డ్ రైతులకు తక్షణమే కౌలు చెల్లించాలి

.మాట్లాడుతున్న అమరావతి దళిత బహుజన జెఎసి కన్వీనర్ చిలకా బసవయ్య

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంత అసైన్డ్ రైతులకు తక్షణమే కౌలు చెల్లించాలని అమరావతి దళిత బహుజన జెఎసి కన్వీనర్ చిలకా బసవయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సోమవారం రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం రాయపూడిలో మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వంలో కూడా అసైన్డ్ రైతులైన దళితులు,ఇతర పేదలకు వార్షిక కౌలు పెండింగ్‌లో ఉండడం బాధాకరమని అన్నారు. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన అసైన్డ్ రైతులు 3,139 మంది ఉండగా సాంకేతిక కారణాలను సాకుగా చూపి కౌలు చెల్లించక పోవడం సరైంది కాదన్నారు. ఉపాధి, వ్యవసాయ పనులు లేక అసైన్డ్ రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, సత్వరమే కౌలు చెల్లించి వారిని ఆదుకోవాలని కోరారు. రాయపూడి సిఆర్‌డిఎ కాంపిటెంట్ అథారిటీ కార్యాలయ యూనిట్ 14, 15 కు సంబంధించి అసైన్ రైతులకు లాటరీ నిర్వహించాలని, అనంతరం ప్లాట్లను వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలని అన్నారు. అసైన్డ్ కేటగిరి 2,4 లోని ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ అమలుకు కూడా చర్యలు చేపట్టాలన్నారు. సి ఆర్ డి ఎ అధికారులు అసైన్డ్ రైతుల సమస్యలపై స్పందించకుంటే తగు కార్యాచరణ రూపొందించి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని బసవయ్య చెప్పారు. కార్యక్రమంలో షేక్ ఖాసిం బుడే, కంభంపాటి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని కంఠం రాజు కొండూరు గ్రామానికి చెందిన ఎస్ టి యానాదులు సోమవారం స్థానిక తహసిల్దార్ ఐ సునీతను కలిసి తమకు స్మశాన స్థలం కేటాయించాలని అర్జీని ఇచ్చారు. 50 సంవత్సరాల క్రితం ఇళ్ల స్థలాలు ఇచ్చి ఉన్నారని కానీ స్మశాన స్థలం కేటాయించలేదని వాపోయారు. ఇతరులు తమ శ్మశాన స్థలంలో రానివ్వడం లేదని తెలిపారు. డొంక రోడ్ల ప్రక్కన పూడ్చి పెట్టే వార మనీ ప్రస్తుతం డొంక రోడ్లు అభివఅద్ధి చేస్తున్నందున ఆ అవకాశం కూడా లేదు అందువలన మాకు స్మశాన స్థలం ఇవ్వాలని తెలిపారు. 15 సెంట్లు స్థలం కేటాయిస్తే సరిపోతుందని తెలిపారు. తహశీల్దార్ మాట్లాడుతూ స్మశాన స్థలాలు కేటాయింపుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి నారా లోకేష్ ఆదేశించి ఉన్నారని ప్రభుత్వ స్థలం ఉంటే వెంటనే కేటాయిస్తాము, లేని పక్షంలో కొనుగోలు చేసి కేటాయిస్తామని వారికి భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యానాది గిరిజన యూత్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు రావూరి గోపి గ్రామస్తులు గంధం నరసింహారావు, మేకల అంకమ్మరావు, కోట్లపాటి అంకమ్మరావు, రావూరి శ్రీనివాస్, గంధం మాధవి బొజ్జలక్ష్మి, కావూరి బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోబాల్డ్‌పేటలోని సిసి డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - గుంటూరు

రానున్న రోజుల్లో గుంటూరు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దటానికి ప్రణాళికలు సిద్ధం చేశామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యే గళ్లా మాధవి అన్నారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 34వ డివిజన్‌లో రూ.54 లక్షలతో వివిధ అభివఅద్ధి పనులకు మేయర్, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కోబాల్డ్‌పేట వద్ద 3వ లైన్‌లో సిసి డ్రైన్ నిర్మించనున్నట్లు వారు తెలిపారు. నియోజకవర్గంలో ప్రజావసరాలను గుర్తించి వాటిని కౌన్సిల్, స్టాండింగ్ కమిటీ సమావేశాలలో ఆమోదింప చేసి, అభివఅద్ధి పనులు వేగంగా సాగేలా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తాళ్ళ వెంకటేష్ యాదవ్, డివిజన్ పార్టీ అధ్యక్షులు అన్వర్, కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, బూసి రాజలత, అధికారులు పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి సభ్యుల నియామక కొరకు ఉత్తర్వులు

ప్రజాశక్తి - మంగళగిరి

శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుల నియామకం కొరకు ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ కమిషనర్ నోటిఫికేషన్ ఇచ్చినట్లుగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం సహాయ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి కె.సునీల్ కుమార్ సోమవారం తెలిపారు. ఆసక్తి కలిగిన వారు దరఖాస్తులను ఈనెల 26వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు దేవస్థానం కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

పిజిఆర్ఎస్‌లో 5 అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

కొత్తపేట తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 5 అర్జీలు స్వీకరించినట్లు తెనాలి తాశీలార్ కె.వి.గోపాలకృష్ణ తెలిపారు. సర్వే సమస్యలపై -3, విద్యుత్ సమస్యపై-1, మున్సిపాలిటీ సమస్యపై-1 అర్జీ స్వీకరించామన్నారు. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని తహశీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో పలు శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమానికి క్రమం తప్పకుండా హాజరుకావాలి

శిక్షణలో పాల్గొన్న మహిళలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

మహిళల ఆర్థికాభివృద్ధికి కుట్టు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. మండలంలోని రేవేంద్రపాడు గ్రామంలో స్త్రీ శక్తి ఉచిత కుట్టు మిషన్ కేంద్రంలో ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కుట్టుపని నేర్చుకున్నట్లయితే భర్త ఒక్కరి సంపాదన మీద ఆధారపడకుండా మహిళలు కూడా కుటుంబానికి అండగా ఉండవచ్చన్నారు. యార్డ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలతో పాటు నారా లోకేష్ సహకారంతో ఈ పథకం అమలు చేస్తున్నారని మహిళలందరూ వినియోగించుకోవాలని కోరారు. మండల టిడిపి అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత మాట్లాడుతూ మూడు నెలల ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రతిరోజు తప్పకుండా హాజరు కావాలని కోరారు. స్త్రీ శక్తి పథకం వలన మహిళలు ఆర్థికంగా కుటుంబ అవసరాల ను ఆదుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షులు వైష్ణవి వాసిరెడ్డి శ్రీనివాసరావు యార్డ్ డైరెక్టర్ జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

ప్రజాశక్తి- తాడే పల్లి

తాడేపల్లి మహానాడు ఈ - మామూర్ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. 200 మంది రోగులు వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఉచితంగా వివిధ రకాల పరీక్షలు అందుకున్నారు. అవసరమైన వారికి మందులు కూడా ఉచితంగా అందజేశారు. జమాతే-ఇస్లామీ-హిందూ సంస్థకు చెందిన డాక్టర్లు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ముతవల్లి ఎస్.కె.పెద్ద బుడే, ఎండి అబ్దుల్ లతీఫ్, ఇర్ఫాన్, భాష, సర్దార్, అప్సర్, ఎస్.కె.భాష పాల్గొన్నారు.

ప్రజల అవసరాలు కోసమే తొలి అడుగు ప్రచారం

ప్రజాశక్తి - చేబ్రోలు

ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించడంతోపాటు గ్రామంలోని సమస్యలు ప్రజల నుండి తెలుసుకొని స్థానిక ఎమ్మెల్యే ద్వారా వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయటమే ప్రధాన లక్ష్యమని సోమవారం ఇంటింటి ప్రచారం పూర్తి చేసిన సందర్భంగా కూటమి కార్యకర్తలు మాట్లాడారు . మండలం లోని తోట్లపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు గ్రామ పార్టీ నాయకులు తెలిపారు. ఈ ఏడాదిలో గఅహ నిర్మాణ శాఖ ద్వారా నిర్మించుకున్న దాదాపు 63 నివాస గఅహాలకు పెండింగ్ లో ఉన్న బిల్లులు బిల్లులు ఇచ్చి పూర్తి చేశారు. గ్రామంలో 5 సిమెంట్ రోడ్లు నిర్మించడం, పంచాయితీ త్రాగునీటి సరఫరాలో భాగంగా పెండింగ్లో ఉన్న పైపులైన్లు పూర్తి చేయటం, పైపులైన్లు విస్తరణ అభివృద్ధి పనులు చేయడం జరిగింది. అంతేకాకుండా గ్రామ అభివఅద్ధిలో భాగంగా ఇంకా 3 రకాల అభివృద్ధి పనులకు ప్రణాళిక సిద్ధం చేయడం చేశామన్నారు. కార్యక్రమంలో గుడిపూడి అశోకు, అత్తోట నవీన్, సోపాటి సాల్మన్ రాజు , కఠివరం అనిల్ , కఠివరం సుమన్ గాజులు వర్తి యేసు రత్నం, కఠివరం కృష్ణారావు , కఠివరం వినోద్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భవన నిర్మాణాన్ని పరిశీలించిన మంత్రి నారాయణ

కార్యాలయన్ని పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలోని రాయపూడి వద్ద సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన నిర్మిస్తున్న సి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ కార్యాలయ భవన నిర్మాణ పనులను పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ సోమవారం పరిశీలించారు. ఆధునిక హంగులతో 2 లక్షల 42 వేల 481 చదరపు అడుగు విస్తీర్ణంలో జి+7 అంతస్తులతో భవనం నిర్మాణం తుది మెరుగులు దిద్దుకుంటోంది.ప్రతి అంతస్తులోని అధికారుల కేబిన్ లు,ఉద్యోగుల వర్క్ స్టేషన్లను మంత్రి పరిశీలించారు.సి ఆర్ డి ఎ, ఎడిసి తో పాటు మున్సిపల్ శాఖకు చెందిన పలు విభాగాలను ఈ భవనంలోకి ప్రభుత్వం తరలించనుంది.వీలైనంత త్వరగా సిఆర్‌డిఎ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేసే యోచనలో ప్రభుత్వం ఉందని అధికారులు చెబుతున్నారు.

వినపతి పత్రం అందజేస్తున్న ఆటో డ్రైవర్లు

ఉపాధి కల్పించాలని ఆటో డ్రైవర్ల వినతి

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఈనెల 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను కల్పించాలని కోరుతూ ఫిరంగిపురం మండల ఎమ్మార్వో ప్రసాద్ రావుకి సిఐటియు ఆధ్వర్యంలో ఆటో వర్కర్స్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఫిరంగిపురం మండల కార్యదర్శి ఎస్.ఎం.వలి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు స్వయం ఉపాధిగా ఎంచుకొని జీవనం సాగిస్తున్నారని, ఉచిత బస్సు పథకం తీసుకురావటం మంచిదేనని, కానీ ఈ పేరుతో ఆటో డ్రైవర్ల ఉపాధికి ప్రమాదం ఏర్పడుతుందన్నారు. గతంలో ప్రభుత్వం వాహన మిత్ర పేరుతో ఆటో డ్రైవర్లకు సహాయం అందించేదని నేడు ఉన్న పరిస్థితుల్లో ప్రతి ఆటో డ్రైవర్‌కి 25 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. డ్రైవర్ల పై వేసేటటువంటి అదనపు బారాలను ఎత్తివేయాలని, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేపూడి కోటేశ్వరరావు, కృష్ణారెడ్డి, జోసెఫ్, రాంబాబు పాల్గొన్నారు.

గ్రామస్థాయి యూనిట్ కార్యాలయాల్లో అర్జీలు ఇవ్వవచ్చు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని రైతులు, ఇతరులు అర్జీలను సి ఆర్ డి ఎ గ్రామ స్థాయి యూనిట్ కార్యాలయంలో అందజేయవచ్చని అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు,రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరులోని సి ఆర్ డి ఎ ప్రాంతీయ కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే 'గ్రీవెన్స్ డే' కార్యక్రమం ప్రభుత్వ సెలవు దినాలలో జరగదని గతంలోనే తెలియజేయడం జరిగిందని, ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకుని గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించబడదని ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు, ఇతరులు తమ వినతులు, ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో పరిష్కారం(జి ఆర్ ఎం) పోర్టల్ ద్వారా ఎప్పుడైనా అందజేయవచ్చని తెలిపారు. రైతులు తమ అర్జీలను రాజధానిలోని సిఆర్‌డిఎ గ్రామస్థాయి యూనిట్ కార్యాలయాలలో కార్యాలయాల పనివేళలలో ఇవ్వవచ్చని అన్నారు. శుక్రవారం తుళ్లూరు సి ఆర్ డి ఎ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ డే ను వినియోగించు కోవాలని ప్రకటనలో కోరారు.

నేడు అమరుల సంస్మరణ దినోత్సవం

ప్రజాశక్తి - తెనాలి

క్విట్ ఇండియా ఉద్యమంలో అమరులైన వారి సంస్మరణ దినోత్సవం మంగళవారం ఉదయం 9 గంటలకు రణ రంగా చౌక్ అమరవీరుల స్తూపాల వద్ద నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వి లక్ష్మీపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయం నుంచి రణరంగ చౌక్ వరకు ర్యాలీ, వివిధ రంగాలలో సేవలందించిన వారిని సత్కరిస్తున్నట్లు చెప్పారు. చైర్ పర్సన్ తాడిపోయిన రాధిక అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, గుంటూరు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎం.నాగలక్ష్మి, ఎస్పి సతీష్ కుమార్, సబ్ కలెక్టర్ సంజన సింహ పాల్గొంటారని తెలిపారు.

రేపు ఎన్ టి ఆర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - తుళ్లూరు

టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు విగ్రహాన్ని బుధవారం స్థానిక అయ్యన్న చెరువు ఒడ్డున అవిష్కరించనున్నారు. సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఎన్ టి ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి,గుంటూరు ఎంపి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పాల్గొంటారు.

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ లో ప్రజలు అందించే అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కారం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులను ఆదేశించారు. జిఎంసి కౌన్సిల్ హాల్లో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుండి 32 అర్జీలు స్వీకరించారు. వాటిని ఆయా విభాగాధిపతులకు అందచేసి పరిష్కారానికి ఆదేశించారు.తొలుత కమిషనర్ ఛాంబర్లో డయల్‌యువర్ కమిషనర్ కార్యక్రమం ద్వారా ఫోన్‌లో 28 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు,ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఎంఒహెచ్(ఇంచార్జి) రామారావు, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

మహిళా పాలిటెక్నిక్‌లో డి ఫార్మసీ ప్రవేశాలకు దరఖాస్తువుల ఆహ్వానం

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు, గుజ్జనగుండ్లలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కాలేజిలో రెండేళ్ల కాలపరిమితి గల డి ఫార్మసీ కోర్సులో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాస్తి ఉషారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ కౌన్సెలింగ్ కోసం ఈనెల 9 నుండి 19వ తేదీ వరకూ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ఇంటర్ బైపిసి, ఎంపిసి, ఓపెన్ ఇంటర్‌లో ఎంపిసి, బైపిసి ఉత్తీర్ణులైన విద్యార్థినులు అర్హులని తెలిపారు. ఆదాయ ధ్రువీకరణ పత్రంగానీ, తెల్లరేషన్‌కార్డు కలిగిని ఓసి, బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులకు అడ్మిషన్ ఫీజు మినహాయింపు, స్కాలర్‌షిర్‌షిప్ సౌకర్యం ఉంటుందన్నారు. అడ్మిషన్ పొందిన విద్యార్థినులకు కళాశాల ప్రాంగణంలోనే హాస్టల్ వసతి ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న వారు అన్ని సర్టిఫికెట్లు, పాస్‌పోర్ట్‌సైజు ఫోటో, అప్లికేషన్ రుసుముంతో ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలన్నారు. ఇతర వివరాల కోసం 9247120305, 9848038769, 9959324563, 9398620953 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఎల్.ఎల్.బి పరీక్షల నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచారి నాగార్జున యూనివర్సిటీ పరిధిలో సెప్టెంబర్ నెలలో జరగనున్న మూడేళ్ల ఎల్.ఎల్.బి రెండవ సెమిస్టర్, ఐదేళ్ల ఆరో సెమిస్టర్ పరీక్షల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు పరీక్షల నిర్వహణ అధికారి పాలపాటి శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఐదు సంవత్సరాల రెండవ సెమిస్టర్ షెడ్యూల్ను విడుదల చేసినట్లు చెప్పారు. ఈనెల 28వ తేదీలోపు పరీక్ష ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బీఈడీ, బీటెక్ ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో గత మే నెలలో జరిగిన బిఈడి నాలుగో సెమిస్టర్ బీటెక్ 4/4 ఒకటవ సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల నిర్వహణ అధికారి అలపాటి శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రీవాల్యుయేషన్కు ఈనెల 19వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.

గడువులోగా అర్జీ పరిష్కరించాలి

ప్రజాశక్తి - గుంటూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారుల్ని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మికుమారి, ఎస్.సి.కార్పొరేషన్ ఇ.డి. శ్రీనివాస్, డిఆర్ఓ ఖాజావలి, ఆర్.డి.ఓ. శ్రీనివాసరావు ప్రజల నుండి 225 పిర్యాదులను స్వీకరించారు. అధికారుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆగస్టు 15వ తేది స్వతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆజాదీ కా అమఅత్ మహోత్సవంలో భాగంగా ఈ నెల 13,14 ,15 వ తేదీలలో ప్రభుత్వ కార్యాలయాలపైన జాతీయ జెండాను ఎగుర వేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ జ్యోతిబసు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపాలి

ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్ ప్రయాన సదుపాయం కల్పిస్తున్న నేపథ్యంలో ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎపి ఆటో, ట్రాలీ డ్రైవర్స్ యూనియన్(సిఐటియు) నాయకులు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. ఉన్నత చదువులు చదువుకొని, ఉద్యోగాలు రాక, ఆటో డ్రైవర్లుగా జీవనం సాగిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం వల్ల జిల్లాలో సుమారు 50వేల కుటుంబాలకు ఉపాధి తగ్గుతుందన్నారు. వాహన కొనుగోలు కోసం బ్యాంకుల ద్వారా రూ.4 లక్షల సబ్సిడీతో కూడిన వడ్డీలేని రుణం మంజూరు చేయాలని డ్రైవర్లను అన్ని రకాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓలా, ఊబర్ వంటి యాప్‌లు రద్దు చేసి, వాటిని ప్రభుత్వమే నిర్వహించాలని, వాహన ఫిట్నెస్ ప్రైవేటు వారిని నుండి తీసుకొని ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. భారతీయ న్యాయ సంహితలో డ్రైవర్లకు భారీ పెనాల్టీలు, జైలు శిక్షలు విధించే బి.ఎన్.ఎస్ లోని 106(1) (2) సెక్షన్లు రద్దు చేయాలని కోరారు.

పెన్షన్ మంజూరైనా ఇవ్వట్లేదు..

గత ఐదు సంవత్సరాలుగా పెన్షన్ కోసం దరఖాస్తులు చేస్తున్నానని, మంజూరైనా పెన్షన్ మాత్రం విడుదల కావట్లేదని తెనాలి మండలం, కఠెవరం గ్రామానికి చెందిన బొంతా వెంకటరత్నం అర్జీ అందజేశారు. ఐదేళ్ల క్రితం భర్త చనిపోవటంతో అతనికి మంజూరైన వృద్ధాప్య పించన్‌ను తనకు మార్చుతామని చెప్పారని, కానీ ఆధార్ తప్పుగా సీడ్ అయ్యిందని పెన్షన్ ఇవ్వలేదన్నారు. ఆధార్ సీడింగ్ సమస్యను సరిచేసుకున్నామని, తర్వాత కొత్త రేషన్ కార్డు తీసుకున్నామని చెప్పారు. ఏడాది క్రితం మళ్లీ పెన్షన్ కోసం దరఖాస్తు చేయగా మంజూరు అయ్యిందని, కానీ బడ్జెట్ లేదని, పెన్షన్ ఇవ్వట్లేదన్నారు. కావున పెన్షన్ విడుదల చేయాలని ఆమె కోరారు.

రేషన్ సక్రమంగా ఇవ్వట్లేదు

గుంటూరు నల్లకుంటలోని 230 రేషన్ షాపులో డీలర్ కె.మీరావలి కార్డుదారులకు రేషన్ సక్రమంగా ఇవ్వట్లేదని 29వ వార్డుకు చెందిన నూకతోటి శామ్యూల్, మరికొందరు గ్రీవెన్స్‌లో అర్జీ అందజేశారు. గత మూడు నెలలుగా రేషన్ ఇవ్వకుండా డబ్బులు గానీ, అదే షాపుకు అనుసంధానంగా ఉన్న జనరల్ స్టోర్‌లో సరుకులుగానీ ఇస్తానని అంటున్నాడని, రేషన్ మాత్రం ఇవ్వట్లేదన్నారు. స్థానికంగా అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న వారికి కూడా రేషన్ ఇవ్వట్లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రెండు ఈపోస్ మిషన్లు వినియోగిస్తున్నాడని, అర్ధరాత్రి సమయంలో బియ్యం మొత్తం ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నాడని మీడియా ఎదుట వాపోయారు. కావున కార్డుదారులు అందరికీ రేషన్ సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో బి.ఇమ్మానియేల్, రాజేష్ తదితరులున్నారు.

గుంటూరు ఛానల్ విస్తరణకు నిధులు కేటాయించాలి

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకూ పొడిగించటానికి నిధులు కేటాయించాలని, పనులు మొదలుపెట్టి గుంటూరు ఛానల్‌ను వెంటనే పూర్తి చేయాలని, నల్లమడవాగు శాశ్వత వరద ముంపు నివారణకు ఇంజినీర్ల కమిటీ రిపోర్ట్‌ల ప్రకారం ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో అర్జీ అందజేశారు. డాక్టర్ కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ ప్రత్తిపాడు, పెదనందిపాడు తదితర ప్రాంతాలకు త్రాగు, సాగునీటి కోసం గత 85 సంవత్సరాలుగా పోరాడుతూనే ఉన్నామని, కృష్ణా నదికి 40 మైళ్ల దూరంలో ఉన్నా ఈ ప్రాంతం నిర్లక్ష్యానికి గురైందన్నారు. అలాగే భారీ వర్షాలు పడినప్పుడు ఆరు నియోజకవర్గాల్లో లక్షలాది ఎకరాలు పంటపొలాలు నీటి మునిగి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో లావు అంకమ్మచౌదరి తదితరులున్నారు.

బహుమతులు అందజేస్తున్న అధ్యాపకులు

ముగిసిన శిక్షణ శిబిరం

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ పర్ఫామెన్స్, ఫైనార్ట్స్, డిపార్ట్మెంట్ ఆఫ్ థియేటర్స్ ల ఆధ్వర్యంలో గత 8 రోజులుగా జరుగుతున్న శిక్షణ శిబిరం ముగిసింది. కేరళ రాష్ట్ర కలరి పట్టు మీద ఉదయ్ కుమార్ , తమిళనాడు కు చెందిన డాక్టర్ రూప శీలమ్ బాటమ్, కుంగ్ ఫూ ఫణీంద్ర కుమార్ ఆయా ప్రక్రియలకు సంబంధించి వివిధ రకాలైనటువంటి విషయాలపై రంగస్థల విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వడం జరిగింది. గత ఎనిమిది రోజుల నుంచి దాదాపు 25 మంది కళాకారులు ఈ అంశాల మీద శిక్షణ పొందారు. ఈ శిక్షణ శిబిరం నిర్వహణ లో వేదిక రంగస్థల సంస్థ అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు వారి సహాయ సహకారాలు అందించారు. రంగస్థల కళల శాఖ అధిపతి ఆచార్య నాగభూషణరావు మాట్లాడుతూ నటులు వివిధ ప్రక్రియలు అలవాటు చేసుకొని ఆచరిస్తూ శారీరక ఆరోగ్యాన్ని కూడా పొందవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. మన తెలుగు నాటక రంగంలో ఈ శిక్షణ శిబిరాలు అందించే శిక్షణ ఉపయోగించుకొని నేటితరం నటులు ఇంకా ఉన్నతి పొందాలని తెలియజేశారు. ఈరోజు జరిగిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో బ్రూనే దేశస్థుడు మన తెలుగువారు డాక్టర్ రమణ రావు తదితరులు పాల్గొన్నారు.

'పోస్టర్ అడాప్షన్'పై గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - గుంటూరు

పిల్లలను దత్తత తీసుకోవాలనుకునే వారు ఆరు సంవత్సరాల పైబడి 18 సంవత్సరాల లోపు పిల్లలను 2 సంవత్సరాలు పెంచి, తర్వాత శాశ్వతంగా దత్తత పొందే అవకాశం పోస్టర్ అడాప్షన్ ద్వారా కలుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్‌లో మిషన్ వాత్సల్య- జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి సంస్థ రూపొందించిన 'కలిసొచ్చే కాలానికి - నడిచొచ్చే పిల్లలు' పోస్టర్ అడాప్షన్ ప్రచార పోస్టర్‌ను కలెక్టర్ నాగలక్ష్మి, జేసీ ఎ.భార్గవ్‌తేజతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుత దత్తత తీసుకోవాలనే తల్లితండ్రులకు ఆలస్యం అవుతున్నందున తాత్కాలిక పోస్టర్ అడాప్షన్ పరిచయం చేయబడిందన్నారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఆరు నెలల నుండి సంవత్సరం వరకు దత్తత తీసుకునే పిల్లలకు తల్లితండ్రుల ప్రేమ, కుటుంబ వాతావరణం కల్పించడం , వారిలో సమాజం పట్ల పాజిటివ్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

దఅక్పథం పెంపొందించడం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఐసీడీఎస్ పీడీ ప్రసూన మాట్లాడుతూ ఈ దత్తత కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏడుగురితో కమిటీ ఏర్పాటు చేయబడిందన్నారు. రిజిస్ట్రేషన్ ఇతర వివరాలకు www.cara.wcd.gov.in వెబ్ సైట్‌ను సంప్రదించ వచ్చన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మికుమారి, ఎస్.సి.కార్పొరేషన్ ఇ.డి. శ్రీనివాస్, డిఆర్ఓ ఖాజావలి,ఆర్.డి.ఓ. శ్రీనివాసరావు , జెడ్పీ సిఇఓ జ్యోతిబాసు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్, మేయర్

14న జరిగే ప్రదర్శనలో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనాలి

ప్రజాశక్తి - గుంటూరు

హర్‌ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా ఈనెల 14న గుంటూరులో 9 అడుగుల వెడల్పు, 10 కిలోమీటర్ల పొడవైన జాతీయ జెండాతో జరిగే ప్రదర్శనలో నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర కోరారు. సోమవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ షేక్.సజిలాతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశంలో తొలిసారిగా 10 కిలోమీటర్ల జాతీయ జెండా ప్రదర్శన గుంటూరు నగరంలో జరగనున్నదని, ఇటువంటి ప్రతిష్టాత్మకమైన దేశ భక్తియుత కార్యక్రమంలో నగర ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని కోరారు. కమిషనర్ మాట్లాడుతూ ఆజాదీ అమఅతోత్సవాల్లో భాగంగా ఈనెల 9వ తేదీ నుండి 16 వరకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు రంగోలి, వ్యాస రచన, వక్తఅత్వం, పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో సమావేశంలో కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, బి.స్మితపద్మజ, డి.లక్ష్మీదుర్గ పాల్గొన్నారు.